అంబేద్కర్ ఆయుర్వేద ఫార్మసీ (రిజిస్టర్డ్)
సర్వదా తురసాయనం
రక్తవృద్ధి బలము చేకూర్చు దివ్యమూలికా పరిశోధనాలయం
పరిణామశూలకు దివ్యౌషధము
250 సంవత్సరాల ఆయుర్వేద ఔషధములు లభించును

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd No H 506 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO సంపుటం 52, సంచిక 74

విజయవాడ, సోమవారం 14-6-1965 THE ANDHRA PATRIKA DAK * * * 6 పుటలు : 8 పైసలు

ఎల్లప్పుడు జాన్‌బ్రాండ్‌వారి బ్రూటాల్ త్రాగండి!
ఇండియా క్లాత్రింగ్ ఇరప్రైస్ విజయవాడ
ఉత్తరప్రదేశ్ మీ పంట్లు ఆక్సి ట్రేడ్ బిజ నిస్ విజయవాడ

సివిల్ సర్జనులప్రయివేటుప్రాక్టీసుని నిషేధసమస్యపై పునరాలోచన

రాష్ట్ర కెమిస్టులసభలో మంత్రిచెన్నారెడ్డిప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 13

ప్రభుత్వ ఆసుపత్రులలోని సూపరింటెండెంట్లు, సివిల్ సర్జన్లు ప్రైవేటు ప్రాక్టీస్ నిషేధించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయడం సంభవమని ఆర్థిక శాఖ మంత్రి డాక్టర్ యమ్. చెన్నారెడ్డి నేడిక్కడి వ్యక్తం చేశారు.

ఆయన ఇంకా యిలా అన్నారు. సమర్థులైన పలువురు వైద్యులు ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నందున, ప్రజలకు ఈ ప్రతిపాదనవల్ల ఇబ్బంది కలుగరాదు ప్రభుత్వ సేవలోని పలువురు డాక్టర్లు, ఆసుపత్రులలో తమకు అందుబాటులోని వివిధ పద్ధతులలోనైనా పూర్తి సమర్థతను పొందారు.

ప్రభుత్వ ఆసుపత్రులలోని పేషంట్ వార్డులలో రద్దీని తగ్గించే నిమిత్తం కొన్ని ఆసుపత్రులు, డిస్పెన్సరీలను ఏర్పాటు చేయవలసిన అవసరత గురించి మంత్రివర్గంలోని నా సహచరులకు వివరించేందుకు యత్నిస్తున్నాను ఈ డిస్పెన్సరీలలో రోగులకు మందులను, ఔషధాలను గిట్టినధరలకే ఇవ్వడం జరుగుతుంది

ఈ పథకాన్ని అమలుజరిపితే, జనరల్ ఆసుపత్రులలో ప్రమాణాలు మెరుగుదలకు కూడా తోడ్పడుతుంది ఈ పథకం కేవలం తన ఆలోచన దీనిని అధ్యయనభావితో అమలు జరపడం ప్రభుత్వానికి సాధ్యపడకపోవచ్చు

మందుల వ్యాపారాన్ని వక్రమపద్ధతిలో నిర్వహించవలసిందని ఆయన వర్తకులకు హెచ్చరిక చేశారు ప్రైవేటు రంగంలోని సంస్థలు కొన్ని ఉన్నత ప్రమాణాలను, నైతిక సంప్రదాయాలను నెలకొల్పకపోతే ప్రభుత్వం రంగంలో ప్రవేశించి పరిస్థితులను చక్కబరచవలసి ఉంటుందని ఆయన అన్నారు

ఉస్మానియా ఆసుపత్రిలో ప్రస్తుతం 120 మంది రోగులకొక వైద్యుడు సంతువ చూడవలసివస్తున్నదని ఆయన అన్నారు

సమాజ శ్రేయస్సు దృష్ట్యా, వైద్యులు తమ స్వంత లాభాలను త్యాగం చేయాలని మంత్రి సలహా యిచ్చారు.

ఖాళీ ప్రతి రెండో వ్యక్తి వైద్యుల అవసరత గురించి విమర్శిస్తున్నారు ఇది వైద్యులు గమనించాలి ప్రతి ఒక్కరూ తమ వృత్తి స్థాయిని, నైతిక స్థాయిని పెంపొందించే ప్రయత్నాలను చేయాలి అని వారు హెచ్చరించారు

వైద్యులు, వైద్య వ్యాపారులు కూడా సమాజంలో ముఖ్యమైన స్థానాన్ని గౌరవాన్ని పొందాలని డా చెన్నారెడ్డి హితవు చెప్పారు తదనుగుణంగా వారు యితరులకు మార్గదర్శకులయ్యేలా ప్రవర్తించాలి

డా చెన్నారెడ్డి "మందుల వ్యాపారులలో గాని, వైద్యులలోగాని ఒకరిద్దరు దుర్నడత గలవారుంటే వారిని బయటకు వెడలనడపాలి"ని యీ సందర్భంలో పేర్కొన్నారు

"సింథటిక్ మందుల తయారీ పథకాలు—ప్రభుత్వరంగంలో నెలకొల్పబడుతున్నవాటి వలన మొత్తం మందుల వ్యాపారంలోనే నూతన తేజం రాగలదని మంత్రి అభిప్రాయపడ్డారు

పవన్‌నగర్‌లోని సింథటిక్ మందుల తయారీ కేంద్రం ఉత్పత్తి ప్రారంభం కాగానే ప్రభుత్వ ఆసుపత్రులకు మందుల సరఫరా నిమిత్తం ప్రయోగాత్మక వ్యాపారంపై ఆధారపడుతుందని వారన్నారు

ఎన్ జీ వోలకు ఉనికితంగా, మందులను సరఫరా చేసే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని డా చెన్నారెడ్డి అన్నారు

మందుల పరిశ్రమ ప్రాముఖ్యాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం యీ ఏడాది బడ్జెట్‌లో అదనంగా 30 లక్షల రూపాయలు కేటాయించినట్లు మంత్రి పేర్కొన్నారు

'సింథటిక్ (డ్రగ్స్‌ప్లాంట్) మందుల కర్మాగారానికి అనుబంధంగా నెలకొనే యితర చిన్నపరిశ్రమలకు ప్రభుత్వం అనుకూలమైన స్థలాలను కూడా కేటాయించిందని వారు చెప్పారు.

4 వ ప్రణాళికను ప్రస్తావించి డా. చెన్నారెడ్డి యిలా అన్నారు

"ప్రణాళికలో కొత్త ఆశలు, కొత్త చిక్కులు కూడా వున్నాయి ప్రజలు యీ ప్రణాళిక విజయానికి మరింత బాధ్యత వహించాలి.

"పితృదాయకమైన దృక్పథం దేశంలో మారిన నైతికత్వం తేగలదు"

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఫార్ములా కాలజీలో డిగ్రీకోర్సులను ప్రవేశపెట్టే విషయమై సైన్సఫ్యాకల్టీతో చర్చిస్తామని డా రెడ్డి చెప్పారు

ఉస్మానియా గ్రాడ్యుయేట్‌ల సంఘం పేరు కూడా, యీ విద్యాసంవత్సరం నుంచి, నవీనమహావిద్యాలయంలో ఫార్ములాకాలజీ డిగ్రీలను ప్రారంభించడానికి అనుమతి యివ్వమని కోరుతూ విశ్వవిద్యాలయాన్ని అభ్యర్థించారని మంత్రి యీ సందర్భంలో వెల్లడి చేశారు.

వైద్యశాఖ డైరక్టర్ శ్రీ డా ఏ.టి.ఎం అబ్దుల్ ఖాదర్ సమావేశానికి అధ్యక్షత వహించారు వారు మందుల వ్యాపారులకు ఉత్తమస్థాయిని, నైతిక విలువలను కాపాడమని విజ్ఞప్తి చేశారు ప్రభుత్వానికి మందుల పరీక్షలపై పూర్తి విశ్వాసమున్నదని వారన్నారు

40 మంది మందుల వ్యాపారులపై తీసుకున్న "ప్రసిక్యూషన్" చర్యలను—పేర్కొని ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితులలో వారు పడేటటువంటి నిబంధనలను ఉల్లంఘించడం వల్ల యీ చర్యలకు పూనుకున్నదని శ్రీ ఖాదర్ చెప్పారు

"న్యాయ నిబంధనలను చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించక, యితరులను ప్రవర్తించనీక 'మందుల వ్యాపారుల సంఘంవారు పూనుకోవాలి అయిన విజ్ఞప్తి చేశారు

ఈ సంఘం అధ్యక్షులైన డా రమేష్ గాంధి మంత్రిగారిని తదితర పెద్దలను అభ్యర్థించారు సంఘ గౌరవ కార్యదర్శి శ్రీ దోంత్ ఆర్ దేశాయ్ వార్షిక వివేదిక చదివారు

అబుల్ రహమాన్

కువైట్, జూన్ 13 మలేసియా ప్రధాని టుంకూ అబ్దుల్ రహమాన్ విమానంలో విన్న ఇక్కడకు చేరుకొన్నారు వచ్చేవారంలో జరుగనున్న కామన్వెల్త్ ప్రధానుల సభలో పాల్గొనే నిమిత్తం ఆయన లండన్ వెడతారు



అంతరిక్షంలో అమెరికా వ్యోమగాములు శ్రీ ఎడ్వర్డ్ వైట్ మరియు శ్రీ జిమ్ మ్యాక్‌డివిట్ సహాయంతో వదలిపెట్టబడ్డ దృశ్యాలు (ఆసో. ఫో. ఫో.)

కచ్‌పై నిరంతర దురాక్రమణవల్ల తీవ్ర విపరిణామాలు

కెనడా భారతీయుల సత్కార సభలో ప్రధాని శ్రీ లాల్ బహదూర్ హెచ్చరిక

ఆట్టావా, జూన్ 13

కచ్ ప్రాంతంలో నిరంతర పాక్ దురాక్రమణ అత్యంత తీవ్రమైన పరిణామాలకు దారితీయగలదు అని ప్రధాని శ్రీ శాస్త్రి హెచ్చరిక చేశారు కచ్ ప్రాంతం యావత్తూ భారత్ దేనని ఆయన ఉద్ఘాటించారు

ఆట్టావాలోని భారతీయులు తన గౌరవార్థం ఏర్పాటు చేసిన సభలో తన సహజ ధోరణిలో, నెమ్మదిగా, ఆడంబరహితంగా ప్రసంగిస్తూ "మన బాధ్యత లేమిటో మనకు తెలుసు ఆత్మగౌరవంగల జాతిగా వాటిని నిర్వహిస్తాము" అని శ్రీ శాస్త్రి ఉద్ఘాటించారు

కచ్ ప్రాంత పూర్వచరిత్రను వివరిస్తూ, ఆ బాటపు ప్రాంతం అంతా భారత్‌కు చెందినదే అని ఆయన అన్నారు

1960 లో అయూబ్‌ఖాన్‌తో తన చర్చలను ఉదహరిస్తూ, సరిహద్దు నిర్ణయం విషయంలో అభిప్రాయభేదా లేమైనా ఉంటే అధికారుల స్థాయిలో చర్చలు జరగాలని, ఆపిమ్మట మంత్రులస్థాయి సమాలోచనలు కూడా విషమమైనపక్షంలో, వివాదాన్ని మధ్యవర్తి పరిష్కారానికి నివేదించాలని నిర్ణయం జరిగినట్లు శ్రీ శాస్త్రి పేర్కొన్నారు

దానిని పాకిస్తాన్ నిరాకరించినట్లు కనిపిస్తున్నదనీ, వారు అతిక్రమణలు జరుపుతూ వచ్చారనీ, చివరకు దురాక్రమణకు పూనుకొన్నారనీ శ్రీ శాస్త్రి వివరించారు

ఈ సమస్య శాంతియుతంగానే పరిష్కారం కాగలదని ఇప్పటికీ తాను ఆశిస్తున్నానని, అయితే పర్వతంకానీ, ఎడారికానీ, అడవికానీ, భారత్‌కు చెందిన ఎంత స్వల్పప్రాంతమైనా సరే భారతీయులు దానిని రక్షించుకోవాలి భారత భూభాగంపై పాక్ ఆక్రమణ కొనసాగినంతకాలం వివాద పరిష్కారమంటూ ఉండబాలదని ఆయన అన్నారు

మనకు చెందిన ఎంత స్వల్ప ప్రాంతం అయినా పాకిస్తాన్ ఆక్రమణలో ఉండటాన్ని సహించబోము అని శ్రీ శాస్త్రి స్పష్టీకరించారు

పాకిస్తాన్ ఇటీవల జరిపిన దురాక్రమణ ఫలితంగా ఆ ప్రాంతం సరిహద్దులోని మూడు వాలుగు స్థావరాలను స్వాధీనం చేసుకొన్నది

వివాద పరిష్కారం జరగడానికి ముందు ఆ స్థావరాలను పాకిస్తాన్ ఖాళీచేసి తీరాలి

భారత్‌కు తన బాధ్యత ఏమిటో, దాని నెలా నిర్వర్తించాలో బాగా తెలుసు

ఈ వివాదం భారత్ ఆర్థికాభివృద్ధికి అవరోధం కల్పిస్తున్నదని

దేశసార్వభౌమత్వం అత్యంత ప్రధానమైన సమస్యటనే తదితర విషయాలు ప్రస్తావిస్తుంది

పాకిస్తాన్ తనవిధంగా దురాక్రమణకు పూనుకోగలదని ఎన్నడూ భావించని భారత్‌కు ఈ దాడి ఆశ్చర్యం కలిగించింది

పాకిస్తాన్‌తో శాంతినే భారత్ కాంక్షిస్తున్నది అయితే భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్తాన్ పత్రికలలోను, ప్రముఖ పాక్ వాయుకుల ప్రసంగాలలోను విద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రచారం జరుగుతుండడంవల్ల శాంతి సాధ్యపడడంలేదు

సామరస్య సాధనకై బ్రిటిష్ ప్రధాని శ్రీ విల్సన్ చేసిన యత్నాలు సంతృప్తికర ఫలితాలను చేకూర్చలేకపోయాయి

సుమారు 300 మంది పాల్గొన్న ఈ సభలో ప్రధాని శ్రీ శాస్త్రి అరగంటసేపు ప్రసంగించారు

ఆంధ్ర విశ్వవిద్యాలయం:

వేతనాల స్కేళ్ల సమస్యపై బోధకులలో అసంతృప్తి

(స్వకీయ విలేఖరి) విశాఖపట్టణం, జూన్ 13

"కొత్త వేతనాల స్కేళ్ళు అమలు జరపడంలో జరిగిన అన్యాయాలకు, జాప్యంవల్ల, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వివిధ కళాశాలలలో గల బోధనా సిబ్బందిలోని సీనియర్ సభ్యులలో అసంతృప్తి, నిస్పృహ కలిగాయి" అని ఉపాధ్యాయ సంఘం సీనియర్ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు

ఉపాధ్యాయులలో నిర్వహిస్తున్న ఈ పరిస్థితి ప్రభావం ముమ్మందు బోధనపై పడగలదని ఆయన వివరించారు ఇటీవల జరిగిన విశ్వవిద్యాలయం సిండికేట్ సమావేశంలో, తృతీయ ప్రణాళిక కాలం స్కేళ్లు అమలు చేసే విషయంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం, ఉపాధ్యాయులకు కొత్త స్కేళ్లను అమలుచేసి, వేతనాలు నిర్ణయించే అధికారం ఉపాధ్యక్షునికి యిచ్చారని ఉపాధ్యాయ ప్రతినిధి తన ప్రకటనను సమర్థిస్తూ వివరించారు సీనియర్ సభ్యులకు వెయిటేజి, ఫిట్‌మెంట్ యివ్వలేదు అందువల్ల సీనియర్ సభ్యులు చాల దెబ్బతిన్నారు

మూడవప్రణాళిక వేతనాల స్కేళ్లు అమలుచేయాలని సిండికేట్ నిర్ణయించిన వెంటనే, సీనియర్ సభ్యులకు వెయిటేజి యివ్వవలసిందిగా ఉపాధ్యాయ సంఘం విశ్వవిద్యాలయంవారిని అర్థించింది అరు సంవత్సరాల సర్వీసుగల అధ్యాపకుడు, కొత్తగా చేరిన వారితో సమానం జీతం పొందుతాడని పేర్కొనబడుతున్నది 10 సంవత్సరాల సర్వీసుగల అధ్యాపకుడు 10 రూపాయల లాభం మాత్రమే పొందుతాడు మీరు ఎంక్రిలి మూడవ పంచవర్ష ప్రణాళిక స్కేళ్లను 1965 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి మాత్రమే అమలుచేస్తున్నారు మూడవ పంచవర్ష ప్రణాళిక 1961 ఏప్రిల్‌లో ప్రారంభమయింది

సిండికేట్‌వారు అనుసరిస్తున్న ఆశ్చర్యకరమైన పద్ధతి ఏమిటంటే, కొంతమంది సిబ్బందిని "ప్రత్యేక సిబ్బంది"గా పరిగణిస్తూ "వ్యక్తిగత వేతనం" "వ్యక్తిగత భత్యాలు" అని మంజూరు చేస్తున్నారు ఇదేస్థాయిలో వున్న ఇతరులను అవిధంగా చూచుటలేదు వెయిటేజీలు యివ్వడానికి సిండికేట్ వారు ఎటువంటి సూత్రాలు నిర్దేశించనందున ఈ విధంగా సంభవిస్తున్నట్లు తెలుస్తున్నది అన్నివర్గాలకుచెందిన ఉపాధ్యాయులు మొత్తం 300 మందికిపైగా వున్నారు ఇందులో వెయిటేజీలు పొందవలసినవారు 54 మంది వున్నట్లు అంచనా వెయిటేజీలు నిర్ణయించేసినందువల్ల విశ్వవిద్యాలయానికి పెద్ద వ్యయం ఏమీకాదు.

ఆర్థిక సహాయంపై కెనడా మంత్రులతో శాస్త్రి చర్చలు

ఆట్టావా, జూన్ 12 భారతదేశం అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కెనడా మన వాలుగవ ప్రణాళికాకాలంలో చేయదగు ఆర్థిక సహాయాన్ని గురించి ప్రధాని శ్రీ శాస్త్రి, నేడు కెనడా ప్రధానమంత్రి శ్రీ పియర్సన్‌తోను ఇతర మంత్రివర్గ సభ్యులతోను విపులంగానే చర్చించారుకాని, యీ విషయంలో కెనడా ఆలోచించి ఒక నిర్ణయానికి యింకా రావల్సి వున్నదని తెలుస్తున్నది

ప్రధాని శ్రీ శాస్త్రి ఆర్థిక సహాయం విషయంలో మరీ లోతుగాపోయి నేడు చర్చలు జరపలేదుగాని, భారత్ స్థితి, 4 వ ప్రణాళికలో కెనడా నుంచి రాగలదనుకున్న సహాయ సదుపాయాల విషయం కెనడా మంత్రులతో ప్రస్తావించారు

భారత్ 4 వ ప్రణాళికకు చెందిన వివరాలు తమకు అందాయని, వాటిపై కెనడా యెంతవరకు, యేతీరులో సహాయపడగలదూ అనే విషయం తాము ఆలోచిస్తున్నామని, కెనడా మంత్రులు వెల్లడి చేసినట్లు పరిశీలకులద్వారా తెలుస్తోంది

శ్రీ శాస్త్రికి, కెనడా ప్రధానమంత్రి, ఆర్థిక పరిక్రమిక, రక్షణ మంత్రులతోను జరిపిన చర్చలలో ఆయన కార్యదర్శి శ్రీ ఝా తోడ్పడ్డారు.

రాజస్థాన్‌లోని

అణు కేంద్రానికి కెనడా పెట్టుబడి పెట్టేసూచన

ఆట్టావా, జూన్ 13:

రాజస్థాన్‌లో నిర్మింపబడుతున్న రెండో అణుశక్తి కేంద్రానికి కెనడా ఆర్థిక పెట్టుబడి పెట్టనున్నట్లు కెనడా పరిశ్రమల మంత్రి శ్రీ ఛార్లెస్ డ్రూరీ, పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు

గతరాత్రి ఉభయ దేశాల మధ్య యీ విషయంలో ప్రాథమికమైన చర్చలు జరిగాయి వచ్చారం అభిప్రాయాల పరిశీలన జరిగింది కాని యింతవరకు యేట్టి ఒడంబడికైనా సంతకాలు జరగలేదు

ఈ చర్చలలో పాల్గొన్న యితర వాయకులు, భారత ప్రధాని కార్యదర్శి అయిన శ్రీ ఝా కూడా విలేకరులగోష్ఠిలో పాల్గొన్నారు

విషమఘట్టం ప్రారంభం

వాషింగ్టన్, జూన్ 13 —

వియత్నాం యుద్ధంలో పరిస్థితి అనుకున్నదానికంటే అమెరికా భావిస్తోంది

వియత్నాంలో అమెరికా సైనిక వ్యూహాన్ని గురించి వివరాలు వివరిస్తూ, ఉత్తర వియత్నాంలో హనోయ్‌పై కాకుండా దాని చుట్టుపట్ల గల స్థావరాలపై అమెరికా దాడులు మరింతగా జరుగగలవని తెలియజేశారు

సైగాన్‌లోని అమెరికా రాయబారి జనరల్ మాక్స్‌వెల్ టేలర్ వాషింగ్టనీయాత్రను పురస్కరించుకొని, రూపొందించిన సైనిక వ్యూహం ప్రకారం దక్షిణ వియత్నాంలో పదాతిదళాలను, ఉత్తర వియత్నాంపై విమానాలద్వారాను అమెరికా యుద్ధాన్ని కొనసాగిస్తుంది

సైనికుల మోగ్గు

హాంగ్‌కాంగ్, జూన్ 13 తమ సేవలు పరువగా సాధించిన విజయాలను పురస్కరించుకొని, దక్షిణ వియత్నాం ప్రభుత్వానికి చెందిన వేలాది సైనికులు తమపక్షాన చేరారని వియట్‌కాంగ్ దళాలవారు పేర్కొంటున్నారు

రష్యానుంచి చైనా అణుశాస్త్రజ్ఞుల ఉపసంహరణ

మాస్కో, జూన్ 13, మాస్కో సమీపంలోని డూబ్నాలో గల అణుశక్తి పరిశోధనా సంస్థలో పని చేస్తున్న చైనా శాస్త్రవేత్తలు శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తిని వినియోగించే విషయమై పరిశోధన జరపడంలో ఏమాత్రం ఆసక్తి లేనందువల్ల చైనాకు తిరిగి వెళ్ళిపోయినట్లు ఇక్కడకు తెలియవచ్చింది.

శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తిని వినియోగించడానికి సంబంధించిన పరిశోధనలు డూబ్నా సంస్థలో సంయుక్తంగా జరుగుతున్నాయి ఆ సంస్థ నుంచి చైనీయుల ఉపసంహరణకు అధికారపూర్వకంగా వివరణ లభించలేదు కాని శాంతియుత ప్రయోజనాలను గురించి పరిశోధనలను నిర్వహించడానికి చైనావారి కేమాత్రం యిష్టంలేదని తెలిసింది

అణ్వస్త్రాలపై పరిశోధనలను జరిపే నిమిత్తం తమ శాస్త్రవేత్తలను పెకింగ్ ప్రభుత్వం వెనుకకు పిలిపించినదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు

అణుధార్మిక శాస్త్రంపై సంయుక్తంగా పరిశోధనలు నిర్వహించడంకోసం 12 పాశ్చిమ్య దేశాలు కలసి 1956 లో డూబ్నా సంస్థను నెలకొల్పాయి. ప్రస్తుతం దాని నుంచి చైనా తన శాస్త్రవేత్తలను ఉపసంహరించడంతో, ఆ సంస్థలో చైనా భాగస్వామ్యం అంతమొందినట్లే కాగలదు.

చైనాకు బ్రిటన్ జెట్ విమానాలు

లండన్, జూన్ 13 5,00,000 స్టెర్లింగుల విలువగల రెండు జెట్—ప్రెస్ విమానాలను, విడిభాగాలకు సమ్యూనిస్టు చైనా ఆర్డరు యిచ్చిందని బ్రిటిష్ వైమానిక సంస్థ విస్ఇక్కడ ప్రకటించింది

రెండు విమానాలలో ఒకదానిని ఈసంవత్సరంలోను, రెండవ దానిని 1966 లోను చైనాకు అందజేస్తారు

హనోయ్‌పై బాంబులు

శాస్త్రి వ్యతిరేకత

అట్టావా, జూన్ 13:

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గతరాత్రి కెనడా టెలివిజన్‌లో ప్రసంగిస్తూ "శ్రీ పియర్సన్ వియత్నాంలో అమెరికా బాంబుల దాడి నిలుపుదలకై చేసినవిజ్ఞప్తిని తానూ పూర్తిగా బలపర్చడమే గాక, అసలు బాంబులు వేయడమే మానివేయాలని కోరుతున్నా మని వివరించారు

కెనడా టెలివిజన్‌కు యిచ్చిన యింటర్వ్యూలో వియత్నాంలో సంప్రదింపులకు అమెరికా బాంబుల ప్రయోగం విలువుదల్ల లేదా పూర్తిగా ఆపుదల చాలా అవసరమని శ్రీ శాస్త్రి ఉద్ఘాటించారు

శ్రీ శాస్త్రి తమ అభిప్రాయాలు, కెనడా ప్రధాని శ్రీ పియర్సన్ అభిప్రాయాలు చాలా రంగాలకు చెందిన అనేక విషయాలలో ఏకీభవించాయి అని చెప్పారు "సమితి"విషయంలో కూడ మా అభిప్రాయాలు ఒకటే అయ్యాయి అని వారు అన్నారు

"మేము దక్షిణ వియత్నాం గురించిమదీర్ఘమైన చర్చలు జరిపాము ప్రపంచంలో శాంతి నిస్థిరతకు గల అవకాశాలను సమితి అవశ్యతను చర్చించాము సమితి ఒక్కటే అనేక దేశాలకు ప్రాతినిధ్యమున్న అంతర్జాతీయ అభిప్రాయ వేదిక ప్రపంచంలో శాంతిపునరుద్ధరణకు సమితి మనగడ చాలా అవసరం.

దక్షిణ కొరియా సేనల తరలింపు

వాషింగ్టన్, జూన్ 13 • దక్షిణ వియత్నాం ప్రభుత్వ దళాలకు మద్దతుగా దక్షిణ కొరియా సేనలను తరలించగలరని భావిస్తున్నారు ఈ సైనిక దళాలు పోరాటంలో పాల్గొంటాయి ప్రస్తుతం దక్షిణ వియత్నాంలో 2000 మంది దక్షిణ కొరియా సైనికులు వున్నారు కాని వారు పోరాటంలో పాల్గొనడంలేదు

దక్షిణ వియత్నాంలోని అమెరికా సైనిక బలాన్ని మరికొంత పెంచవచ్చునని వారు చెప్పారు అంతే ఎంతమేరకు ఈ పెంచేపు జరగగలదో వారు వెల్లడించలేదు



మరణం

నా భార్య రాధమ్మ 9–6–65 తేదీన మరణించినది. పెద్ద కర్మ 19–6–65 తేదీ శనివారం రోజు నా యింటివద్ద జరుగును.
పిళ్లి వెన్నుకృష్ణ, నవ్వంపేట్టు.

వ్యాపారము

మ్యాటర్, సైకిల్, రేడియో, ఫాన్, టైప్ రైటర్, పెంటింగ్ మెషినరీ వగైరాలు పాత కైనా క్రొత్తకైనా మంచిధరలకు చెల్లింపు పద్ధతినగాని లేక పూర్తి లాభముపుచుగాని యొక్కడికైనా రోడ్డు, రైలు, విమానం లేక పోస్టుద్వారా వస్తువులు చేయబడును మీకు కావలసినవారి వివరములకై ఇంగ్లీషులో వ్రాయండి
Gift & Co., 65/2, Hazara Road, Calcutta 19.

1965 ICA సెక్షన్ 412 మేరకు ప్రకటన

హిందూపురం మ్యూచియల్ బెనిఫిట్ పర్మనెంటు ఫండు లిమిటెడ్ మెంబర్లకు ఇందుమూలకముగా తెలియజేయడమైనది

ఈ ఫండ్ ఆఫీసు సెక్రటరీగా శ్రీ N S అశ్వత్థయ్య శెట్టిగారిని 21—4—65 తేదీ రెజల్యూషన్ నెం 1 లో డైరెక్టర్లు ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు

(sd) N S అశ్వత్థయ్య శెట్టి
సెక్రటరీ

రాయలసీమ సహకార శిక్షణాలయము, అనంతపురం

సైక్షణాలయములో 1—7—65 నుండి 31—5—66 వరకు సహకారశిక్షణ ఇవ్వబడును. ఇందుకుకావలసిన విద్యార్హతలు ఇతరవిషయములు తే 20—5—65 ది ఆంధ్ర పత్రికలో మరి తెలుగుపత్రికలు దరఖాస్తు పారము ఖరీదు రు 3 — దరఖాస్తులు యీ శిక్షణాలయము చేరుటకు గడువు 20 6 65 నుండి30—6—65వరకు పొడిగించబడినది

పి బయ్యపరెడ్డి,
ప్రెసిడెంటు

NOTICE

Under Section 412 of I C Act 1956

The Members of the Hindupur Mutual Benifit Permanent Fund Ltd, are hereby informed that Sri N. S Aswarthaiah Setty has been elected to be Secretary of this Fund in Directors' Meeting unanimously in resolution No I dated 21—4—65.

(Sd N. S. Aswarthaiah setty,
Secretary.

ది సివిల్ ఇంజనీరింగ్ కాలేజి, మచిలీపట్నం-(రిజిస్టర్డు) స్థాపితము-1955 కేంద్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వములచే B E డిగ్రీకి సమానముగా రికగ్నయిజ్ కాబడిన AMIE పరీక్షలకు క్రిష్టమైన కోర్సులు కలవు హాయ్యర్ సెకండరి, PUC, B SC., (1st year) B. A. B SC. L M E లకు ప్రత్యేక కోర్సులు కలవు AMIE సంస్థ లచ్చింటి కన్న హెచ్చు పరీక్ష ఫలితములు ప్రస్తావిస్తము, అప్లికేషను కొరకు ప్రిన్సిపాల్‌గారికి రూ 1–25 పైసలు పంపవలయును పూర్ప ప్రాంతం 21–6–65

తిరుమల తిరుపతి దేవస్థానముల తిరుపతి వేలం నోటీసు

తిరుమల తిరుపతి దేవస్థానమునకు చెందిన శ్రీ వెంకటేశ్వర డైరీ ఫారములోని సింధికోడె దూడలు, ఆవులు, పెయ్యలు, పారియానాకోడె దూడలు, ఆవులు, పెయ్యలు, ముర్రా దున్నపోతులు, ముర్రా బర్రెలు, వర్తమానపుపాలు 25—6—1965 వ తేది ఉదయం 9గంటలకు శ్రీ వెంకటేశ్వర డైరీఫారములో శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారి వల్లగాని, వారి అనుమతి పొందిన మరి యే యితర ఆఫీసరు వారి వల్లగాని బహిరంగముగా వేలము చేయబడును

1) వేలములో పాల్గొనువారు వేలం ఆఫీసరువారివద్ద రూ 75— (అక్షరాల రూపాయలు డెబ్బది ఐదు మాత్రము) దరావత్తు చెల్లించవలయును.

2) ఏ పశువునకు గాని వేలములో తగిన ధర రానియెడల సదరు పశువునకు సంబంధించిన పాటను నిలుపుటకుగాని రద్దు చేయుటకు గాని, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారికి గాని, వారితరపున అనుమతి పొందినవారికిగాని అధికారము కలదు.

3) ఏ కారణము తెలుపకయే వేలమును మరియొక తేదికి పొడిగించుటకుగాని, లేదా నిలుపుటకుగాని ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారికి అధికారము కలదు.

4) వేలములో ఎక్కువ పాట పాడిన వారలు దారు పశువుల పూర్తి ఖరీదును, మరుసటి ఉత్తరువు పొందిన తక్షణమే పైకము చెల్లించి పశువులను తీసుకొనవలెను

5) ఏ కారణము చేతనైనను వేలములో ఎక్కువగా పాట పాడిన వారలుదారు సదరు పైకము చెల్లించి పశువులను తీసుకొని పోనియెడల సదరు ఒకటవ కండిషనులోని ధరావత్తు చెల్లించినపైకము దేవస్థానమువారికి చెందును వారిని నిర్యాతనము చేయబడును.

6) ఒకటవ కండిషనులోని ధరావత్తు పైకము పాట పూర్తి అయిన తరువాత వేలములో పాట నిలువనివారికిమాత్రమేవారిని యివ్వబడును.

7) పశువులను గూర్చి మిగత విషయము అను శ్రీ వెంకటేశ్వర డైరీ ఫారము ఆఫీసులో, ఆఫీసు పనివేళలలోపల పొందవచ్చును.

బి నరసింగరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

భారత్, కెనడా సంబంధాలు

ప్రధాని శ్రీ శాస్త్రి కెనడాకు వచ్చారు ఎదురోజులుఉంటారు ఈ సందర్భంలో ఆయన ఆదేశంలోవున్న భారతీయులను కలుసుకుంటారు ఆ భారతీయులు ఆయనకు ఘనమైన స్వాగతం ఇస్తారు ఈ ఉభయ దేశాల మధ్యను స్నేహసంబంధాలు దృఢతరమైనవనడానికి ఇది ఒక గుర్తు

అటు ఆసియాలో భారతదేశము, ఇటు అమెరికాఖండంలో కెనడా దాదాపు ఒకేవిధమైన పద్ధతులను అనుసరిస్తున్నాయి ప్రపంచంలో శాంతి సంరక్షణకు ఏకవిధ సమర్థములైన శక్తులుగా ఉద్భవిస్తున్నాయి బహువిధ సమస్యా జటిలమైన లోకానికి శాంతి చేకూర్చడానికి యత్నిస్తున్నాయి

ఇప్పుడు వియత్నాం వ్యవహారం వుంది లావోస్ సంగతివుంది ఈ రెండు ప్రదేశాలలో శాంతిని తెచ్చిపెట్టడానికి పోలెండుతో కలిసి ఈ రెండు రాజ్యాలు అంతర్జాతీయ పర్యవేక్షక సంఘంలోవుండి కృషి చేస్తున్నాయి కాబట్టి కెనడా, భారత ప్రధానులు విధిగా ఈ వ్యవహారాన్నిగూర్చి చర్చిస్తారు వియత్నాంలో, లావోస్‌లో పరిస్థితులు బాగుండలేదు అంతర్యుద్ధాలతో సతమతమైపోతున్నాయి ఆ యుద్ధాలు పెద్ద యుద్ధాలు కాకుండా చూడ్డానికి ఈ రెండు రాజ్యాలు కృషి చేస్తున్నవి గనుక, విధిగా ఈ సమస్యలు శ్రీ శాస్త్రి, శ్రీ పియర్సన్‌లు చర్చిస్తారు ఆదివారంగా 18 రాజ్యాల నిరాయుధీకరణ సంఘాన్ని గురించి కూడా చర్చిస్తారు

ఇదిగాక ఈ రెండు దేశాలమధ్యను సంబంధాన్ని పెంచుతున్న ఇంకో విషయంవుంది

కెనడా ప్రధాని పెర్సన్ పియర్సన్

అది అణుశక్తి శాంతియుత వ్యవహారానికి సంబంధించింది ఇరువురు ప్రధానులూ ఈ రెండు దేశాలు ఈ వ్యవహారంలో ఒకరికొకరు సహకరించుకుంటూ సమిష్టిగా పనిచేస్తున్నాయి ఈ విషయం కూడా చర్చిస్తారు

ఇదికాక ఇంకో ముఖ్యమైన సమస్యవుంది. అది కెనడాకు వలసవచ్చి ఉంటున్న భారతీయులకు సంబంధించింది వీరి సంఖ్య, ఆ దేశం జనాభాతో పోలిస్తే పెద్దగా చెప్పుకోవలసిందికాదు. అయినా ఈ కెనడా భారతీయుల సంఖ్య పెరుగుతున్నది. కెనడా తన వలస శాసనాలను సడలించడంవలన ఇంకా పెరుగుతున్నది

1961 లో కెనడాలో 772 మంది భారతీయులు ఉన్నారు ఆ మరుసంవత్సరానికల్లా ఈ సంఖ్య 830 అయింది కెనడా విధానంలో మార్పురావడంవలన ఈ మార్పు జరిగింది 1963 లో చూస్తే కెనడాలో భారతీయులసంఖ్య 1331 దాకా వెళ్ళింది. కెనడా ప్రభుత్వం పాలుకు 150 మంది చొప్పున రానిస్తున్నది వీరుకాక కెనడాలో పూర్వంనుంచి ఉంటున్నవారు ఉన్నారు అయితే ఆ దేశంలో ఎంతమంది భారతీయులు ఉన్నారో చెప్పడం కష్టం కాని 1946—63 సంవత్సరాలమధ్య 7 వేలమంది దాకా భారతీయులు కెనడాలో ప్రవేశించినట్లు లెక్కలు ఉన్నాయి. వీరిలో అధిక సంఖ్యాకులు, అనగా 4700 మంది 1907 1909మధ్యకెనడాలోప్రవేశించారు 1961లో తయారు చేసిన జనాభా లెక్కల ప్రకారం వీరిలో అధిక సంఖ్యాకులు కెనడా పశ్చిమ తీరంలో, బ్రిటిష్ కొలంబియాలో నివసిస్తున్నట్లు తేలింది ముఖ్యంగా వాంకోవర్‌చుట్టూ

భారతీయులు తమ ఆవాసాలను ఏర్పాటు చేసుకున్నారు

ఆ ప్రాంతంలో భారతీయులు గ్రామాలు గ్రామాలుగా నివసిస్తున్నారు కలప వ్యాపారం ముఖ్యమైన వృత్తి కొంతమంది ఈ వ్యాపారంలో బాగా డబ్బు గడించారు కలప కోతమిల్లుల వ్యాపారం అంతా వారిచేతుల్లోవుంది

భారతీయులంటే కెనడాలో మంచి ఆదరణవుంది జనాభా అంతటితో వారు ఐక్యంకాక, తమ విశిష్టత నిలుపుకుంటున్నారు ఆ దేశం జనాభాలో వారు ప్రత్యేకస్థితిని పొందగల్గారు ఈ ప్రత్యేకతకు చేరకారణం ఏమిలేదు అది మత విశ్వాసానుబట్టి ఏర్పడింది ఇతరులు తెచ్చిపెట్టిందికాదు వారికి వారే తెచ్చుకొన్నది

ఇటీవల ఈ విషయ దోరణిలో మార్పు వస్తున్నది కెనడా సమాజంలో వారు గూడా క్రమంగా భావతః లీనమైపోతున్నారు

కెనడాలో భారతీయులైన విద్యార్థులు కూడా చదువుకుంటున్నారు విశ్వవిద్యాలయాలలో, సాంకేతిక కళాశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్నారు కామన్‌వెల్త్ శిక్షణ పథకంలో కెనడాప్రత్యేక ఏమీ ఇందులో ప్రతిపాదిస్తున్నది ఈ విద్యార్థులలో ఎక్కువమంది బ్రిటిష్ కొలంబియా విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్నారు కొందరు అంటారియోలో చదువుకుంటున్నారు

భారతదేశానికి కెనడా ఆర్థిక సహాయం చేస్తున్నది ఇందులో అధికభాగం కొలంబో పథకంక్రింద సమకూర్చబడుతున్నది. ఇట్లా 1963 నాటికి కెనడా చేసిన సహాయం 23 కోట్ల 89 లక్షల 56 వేల డాలర్లుగా ఉంది

భారత దేశం అణుశక్తి ఉత్పత్తి రంగంలో దిగడం కెనడాకు ప్రత్యేక ఇష్టమైన విషయం 1963 నవంబరులో ఒక ప్రకటన జరిగింది అదిమొదలు భారత దేశానికి కెనడా అణుశక్తి ఉత్పత్తి వ్యవహారంలో సహాయం మొదలు పెట్టింది అణువిద్యుత్ కర్మాగారం నిర్మాణానికి అంకురార్పణ జరిగింది. ఈ వ్యాపారం కెనడాకు అంతర్జాతీయపు మార్కెట్టులో పడటం అదే మొదలు భారజలం విని యోగంలో భారత దేశం కెనడా పద్ధతిని అనుసరిస్తున్నది బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు అనుసరిస్తున్న పద్ధతులు కూడా ఉన్నాయి ఆ పద్ధతులను భారత దేశం చేపట్టలేదు కెనడా పద్ధతిని చేపట్టింది. 1956 లో ప్రయోగరీతిని ఒక "రియాక్టరు" నిర్మాణమైంది

భారత దేశం కెనడాలమధ్య విజ్ఞానశాస్త్ర సాంకేతిక విజ్ఞాన సమాచార పరివర్తనాలకు సంబంధించిన ఒప్పందాలు రెండు ఇప్పుడు అమలులో ఉన్నాయి ఇంకో ఆరు ఏళ్లవ్యవధి వాటికి ఉంది ఇదిగాక ఇంకో ఒప్పందం ఉంది దాని ప్రకారం రాజస్థాన్‌లో రాణాప్రతాప్‌సాగర్‌వద్ద కెనడా అణు విద్యుత్‌కర్మాగారాన్ని కట్టిస్తున్నది ఇది 2 లక్షల కిలోవాట్ అణు విద్యుత్ కేంద్రం.

ఈ విద్యుత్ కేంద్రం పూర్తి అయితే విద్యుత్ ధరిద్రాణమైన విశాలమైన భారత్ ప్రాంతాలకు విద్యుత్ భాగ్యం సమకూడి వస్తుంది ఢిల్లీకి కూడా అందులోంచి విద్యుచ్ఛక్తిని పరఫరా చేయవచ్చు అప్పుడు భారత దేశం బొగ్గు మొదలైన శక్త్యుత్పాదక ఇంధన ద్రవ్యాలమీద ఆధారపడవలసిన అవసరం తగ్గుతుంది

అస్సాంలో ఉక్రూవద్ద జల విద్యుత్ కేంద్రం ఉంది ఆ విద్యుత్‌కేంద్రం విస్తరణకు సహాయం చెయ్యడానికి కెనడా అంగీకరించింది అదేవిధంగా ఇడ్డికి జలవిద్యుత్ ప్రాజెక్టుకు కూడా కెనడా సహాయం ఉంది అప్పుడు అక్కడ కొబాల్ట్— థెరపీ యూనిట్లను మన కూరుస్తున్నది ఇంకా అనేక విధాలుగా సహాయం చేస్తున్నది

కెనడాలో భారతీయులకు ఘనస్వాగతం

అట్టావా, జూన్ 13: ప్రధాని శ్రీ శాస్త్రి పర్యటనకు, యిక్కడి ఆయన కార్యక్రమాలకు కెనడా పత్రికలు, రేడియో కూడా చాలా ప్రాముఖ్యము నిస్తున్నాయి మూడురోజులుగా శ్రీ శాస్త్రి యిక్కడ వుంటారు నేరుగా ఆయనకు ప్రజల మధ్యకు శాస్త్రి ప్రకాశం ఒకసారి మాత్రమే లభ్యమైనట్లు మొన్న నాయన, "వార్ మెమోరియల్"పై పుష్పగుచ్ఛం ముంచడానికి వెళ్లినప్పుడు అనేకులు ప్రజలు శ్రీ శాస్త్రిని చూడటానికి గుంపులుగా చేరి ఆదర గౌరవాలతో హార్దధ్వనాలుచేశారు

ఒక స్థానిక పత్రికలో టూరిస్ట్ బ్యూరో వంటి భారతీయ సంస్థల ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక ఆకర్షణ వెలుబడింది అందులో ఒక పూర్తిపేజీ కవ్‌బాడవ వృత్తాంతం, పాకిస్తాన్ కుతంత్రాలు వివరింపబడ్డాయి దీనికి పాక్ హైకమీషనర్ "మర్యాద అయిన లాంఛనం" కాదని విరసించారు

అయితే యీ విషయాలు ప్రధాని శాస్త్రి దృష్టికి వచ్చినట్లులేదు. ఇది ఆయనకు తెలియబరిచవలసినంత అగత్యమున్నట్లు భారతీయ దౌత్యకార్యాలయ అధికారులు భావించలేదు

ఈ విషయం భారత ప్రతినిధి దృష్టికి రాగా ఆయన అభ్యంతరం వెలిబుచ్చారు

నిన్న ఉదయం ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి అట్టావాలో భారత్ హైకమీషన్ కార్యాలయానికి వెళ్ళాడుగా, సారిపోగునవా అనుకోకుండా అక్కడ వచ్చిన వారు గూడా ప్రజలు గౌరవాదరాలతో హార్దధ్వనాలు చేశారు

భారతదేశానికి ఆర్థిక సహాయం విషయంలో కూడా, చాలా సహాయం కెనడా యిస్తూ వస్తున్నదని మరొకసారి చూపుతున్నారని తెలుస్తోంది

నిన్న ఉదయం శ్రీ శాస్త్రి కెనడా ఆర్థికమంత్రితో చర్చలు జరిపారు వాణిజ్య పరిక్రమం మంత్రులతో కూడా చర్చలు జరిపారు

పియర్సన్‌కు శాస్త్రి విందు

ప్రధాని శ్రీ శాస్త్రి నిన్న కెనడా ప్రధాన మంత్రి శ్రీ పియర్సన్ గౌరవార్థం చేసిన విందుకు అంతకు క్రితం ఆహ్వానం అందుకుని కూడా పాకిస్తాన్ హైకమీషనర్ రాలేదు.

ఈ విందుకు 50 మంది దాకా మంత్రులు సుప్రీంకోర్టు జడ్జీలు, ఇతర హైకమీషనర్లు హాజరయ్యారు ప్రధాని శాస్త్రి చేసిన యీ విందులో అతిథులకు ప్రత్యేకంగా, విమానంలో భారతదేశంనుంచి తెప్పించిన మామిడి పళ్లు కూడా వడ్డించారు.

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, శాఖాహారం, అది కూడా ఎక్కువగా పళ్లు, పచ్చికాయలు మాత్రమే తీసుకున్నారు

విందుసమయంలో శ్రీ శాస్త్రి సభా చమత్కారోక్తులు చాలా వెలువడ్డాయి "పత్రికలవాళ్లు మన గురించి చాలా అతిశయోక్తులు రాస్తారు" అన్నమాటపై శ్రీ పియర్సన్ "శ్రీ శాస్త్రి గంగావదిని చిన్న తనంలో బళ్లోకి వెళ్తూ దాటిన ఉదంతం ఒకటి, అది ఆయన నిత్యకృత్యంగా పేర్కొనబడింది, అలాగే తన విషయంలో కూడా పత్రికలవారు అటువంటి అతిశయోక్తినే ప్రచారంలోకి తెచ్చారని అన్నారు అయితే శ్రీ పియర్సన్‌పట్ల ప్రచారంలోనున్న విషయానికి, శాస్త్రి "గంగావదిదాటిన ఉదంతా"నికి కొంచెం తేడా వుంది శ్రీ పియర్సన్ విషయంలో ప్రాముఖ్యంలోవున్న సంగతి అసలు ఒకసారైనా జరగనేలేదు అని కెనడా ప్రధాని అన్నారు.

శ్రీ శాస్త్రి, గతరాత్రి తనకూ, శ్రీ పియర్సన్‌కూ గల మరో ముఖ్యమైన పోలిక చెప్పారు. 'మా యిరువురికీ చెరి తొమ్మిదుగురూ మనుమలున్నారు.

"వేడుమాత్రం శ్రీ పియర్సన్‌ను నేను ఒక్కవిషయంలో అనుసరించను" అన్నారు శ్రీ శాస్త్రి "ఆదేమిటయ్యా అంటే ఆయనలాగ యిప్పుడు నేను ఉపన్యాసంయివ్వను, రాజకీ, 'టోస్టు' మాత్రం చెప్తున్నాను" అంటూ ఆయన మంచినీరు (గ్లాసుతో) (ద్రాక్షసారాయం బదులు) టోస్టు చెప్పారు బదులుగా భారత రాష్ట్రపతి శ్రీ పియర్సన్, ఆయన బృందం 'టోస్టు' చెప్పారు వారు మాత్రం ద్రాక్షసారాయం (గ్లాసు)తోనే 'టోస్టు' చెప్పారు.

ఆటోమేటిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజీల ఏర్పాటు

600లకు పైచిలుకు ఫోనులుంటుకు కేంద్రాలలో సాధ్యం: ఇందరుసదస్యులకు పి.ఎం జి వెంకటి

(స్వకీయ విలేఖరి) బందరు, జూన్ 13:

విజయవాడ గుడివాడలలోను, 600 ఫోనులకు మించిన కేంద్రాలలోను త్వరలో ఆటోమెటిక్ టెలిఫోన్ పద్ధతి ఏర్పాటు చేయనున్నట్లు ఆంధ్ర సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ ఎం స్వామినాథన్ ఇక్కడి తెలియజేశారు

టెలిఫోన్ సర్వీసెస్ అభివృద్ధి తీరుపై ఇక్కడి జరిగిన సదస్సులో శ్రీ స్వామినాథన్ మాట్లాడుతూ ఆంధ్రలో టెలికమ్యూనికేషన్స్ శాఖ పని చేసే ఒక రాష్ట్రపు కంటే పెద్దదిగా పరిణమించి ఆటోమేటిక్ పద్ధతిని సత్వరంగా ఉపయోగించకోవలసి ఉన్నదని ఆయన అన్నారు

ఒక సంవత్సరంలో ఎక్స్ఛేంజీకి కావలసిన సిబ్బంది సమస్య రిటైర్మెంట్ అయ్యేటట్లు చూస్తామని, ఈ సదస్సులోచేసే సూచనలు సిబ్బంది సమస్యలు స్వయంగా పరిశీలించి వీలున్నంతవరకు సహాయపడ గలమని శ్రీ స్వామినాథన్ హామీ ఇచ్చారు

"టెలికమ్యూనికేషన్ శాఖ సిబ్బందిలోని అసంతృప్తి, నిరాశ, విస్మరాలు తొలగించి తగిన వేతనాలు, గృహవసతి సౌకర్యాలు ఎక్స్ఛేంజీకి తగిన సంఖ్యలో సిబ్బంది, వీరి మిషన్ల స్థానికత్వానికి ఏర్పాటు చేయబడే ఈ శాఖ సమర్థవంతంగా పనిచేయబడి, ప్రజలకు ఉపయోగపడుతుంది" మొన్న ఇక్కడ జరిగిన 'టెలికమ్యూనికేషన్ శాఖ విస్తరణ— తీరు తెన్నులు పై జరిగిన సదస్సులో పత్రికలు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు

ఆంధ్రప్రదేశ్ టెలికమ్యూనికేషన్ శాఖ సిబ్బంది 10 వ వార్షిక మహాసభల సందర్భంలో 3 వ రోజు ఏర్పాటు చేసిన ఈ సదస్సులు రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు శ్రీ శ్రీపాద లక్ష్మీనరసింహం అధ్యక్షత వహించారు.

ఆంధ్ర సర్కిల్ టెలిగ్రాఫ్స్ డైరక్టరు శ్రీ దండాపాణి, సదస్సు సమన్వయకర్త, ఈ శాఖకు మామర్వైజరుల్లు, అధికారులు ఉన్నా సిబ్బంది సక్రమంగాను, సమర్థవంతంగాను నిర్వహింపబడినప్పుడే పేరు ప్రతిష్టలొస్తాయని అన్నారు ఆధునిక పద్ధతిలో ఈ శాఖ పునర్నిర్మాణం కాలేదని అంగీకరిస్తూ, ఆధునిక మిషన్లు ఏర్పాటు, ఆటోమేటిక్ ఎక్స్ఛేంజీలు ఏర్పాటు చేసినా వీటిని కూడా సరిగా నిర్వహించినప్పుడే లోపాలు లేకుండా పొగలవానికి నిలుచుతుందని వాడకందారులు తరచు చేసే విమర్శకు తావులేకుండా చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు

శ్రీ శ్రీపాద లక్ష్మీనరసింహం మాట్లాడుతూ సిబ్బందిలోని సమస్యలు— అసమర్థతలకు బాధ్యత అధికారులదేనని, సిబ్బంది చేతనైన సంతరకు సక్రమంగా పని చేస్తున్నా, కైన్సు పరికేక వాడకందార్లు విమర్శలకే గాక, వారిచే దూషించబడటానికి గురికాబడుతున్నారనీ, ప్రజలు కూడా అనవసరమైన ఈ సదస్సు ఏర్పాటు చేయబడినదనారు.

టెలి ఇంజనీరింగ్ మామర్వైజరు శ్రీ పి సూర్యనారాయణ, అఖిల భారత ఇంజనీరింగు మూడవతరగతి యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వోంప్రకాశ్‌గుప్త, శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శ్రీ వానిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ ఆర్ కె. రావత్ (కార్యదర్శి, టెలిఫోనింగ్ క్లాస్ పేంటరు) వాడకం (పేన్లు) దర్శ సంఘ కార్యదర్శి శ్రీ ఆర్ డి యల్ నరసింహమూర్తి, వ్యవసన్ (విజయవాడ), జి బి. వి మబ్బరయ శాస్త్రి (చీఫ్ యూనియన్ వాయకులు) వి. రామకృష్ణారెడ్డి, శైన స్టేన్ అండ్‌క్లాసు 4 సిబ్బంది సంఘకార్యదర్శి శ్రీ చంద్రశేఖర్, ఈ శాఖ అభివృద్ధికి అనేక సూచనలు చేశారు శ్రీ వానిలాల గోపాలకృష్ణయ్య కూడా ప్రసంగించారు

శ్రీ జి బి వి మబ్బరాయ శాస్త్రి వందన సమర్పణతో సదస్సు ముగిసింది.

రు 775 కోట్లతో రాష్ట్ర నాల్గవప్రణాళిక

ఆంధ్రప్రదేశ్ నాలుగవ ప్రణాళిక మొత్తం 775 కోట్ల రూపాయలతో రూపొందించి, కేంద్రానికి పంపడం జరిగిందనీ, ఇది మూడవ ప్రణాళిక మొత్తానికి రెట్టింపనీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి నేడు "ఆంధ్రపత్రిక" ప్రతినిధితో చెప్పారు.

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 13:

నాలుగవ ప్రణాళిక అంచనాలు గురించి నిన్న మధ్యాహ్నం ముఖ్యమంత్రి ప్రణాళికాశాఖ అధికారులతో సమాలోచనలు జరిపారు ఈ నెల 22 వ తేదీన కేంద్ర అధికారులతో ఈ ప్రణాళిక విషయం గురించి మాట్లాడడానికి ముఖ్యమంత్రి ఢిల్లీ వెడుతున్నారు

3 ఏళ్ళనుంచి ఖాళీగాఉన్న ఇళ్ళ పరిస్థితి

గృహ నిర్మాణ మండలి అధికారులతో వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాలలో చేసిన వారికి కట్టిన ఇళ్లు కొన్ని ఆక్రమించబడి ఉన్నవాటి పరిస్థితి గురించి ముఖ్యమంత్రి సమాలోచన చేశారు ఇలాంటి ఇళ్లు వరంగల్ జిలా లో 260 పైగానూ, వారంగల్ పేటలో మరికొన్ని ఉన్నట్లు మా తెలుసుకున్నారు ఇళ్లలో ఎవరినైనా ప్రవేశ పెట్టడమో, లేక పోతే వాటిని వేలం వేయడమో జరగాలని, మూడు సంవత్సరాలుగా ఖాళీగా ఉండటం హాస్యాస్పదమని ముఖ్యమంత్రి పాల్గొంటించినట్లు తెలుస్తున్నది.

సతీసక్కుబాయి

12—6—65 రాత్రి విజయవాడలో వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో శ్రీ సరస్వతి సంగీతనాట్య మండలివారు శ్రీ శ్రీ సామరాజు రామారావుగారిచే రచింపబడిన సతీసక్కుబాయి నాటకం ప్రదర్శించారు ఇందులో భక్తరాజు వెంకటేశ్వరరావు, పులిపాటి యోగానందం, వి. బాబూరావు, భోగరాజు సుబ్బారావు, వసంత షీక్ పింగు మున్నగువారు నటించారు.

క్రీడారంగం

బాలురకు వాలీబాల్ పోటీలు

అలహాబాద్‌లో నిర్వహణకు నిర్ణయం

అలహాబాద్, జూన్ 13: బాలుర (జూనియర్స్) జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలను ఈ శీతాకాలంలో అలహాబాద్‌లో నిర్వహించడానికి అఖిల భారత వాలీబాల్ సమాఖ్య కార్యవర్గం నిన్న నిశ్చయించింది

రష్యానుంచి వచ్చే పురుషుల వాలీబాల్ జట్టును ఈ వేలోకాక ఆగస్టులో రావలసిందిగా కోరడానికి కూడా కార్యవర్గం తీర్మానించింది.

డబుల్స్‌లో కృష్ణన్ జంట ఓటమి

బ్రిస్టన్, జూన్ 13: ఇంగ్లాండ్ గ్రాస్ కోర్టు చెల్టన్ పోటీలో పురుషుల డబుల్స్ సెమీఫైనల్స్‌లో భారతీయ ఆటగాడు రామనాథన్ కృష్ణన్ జట్టు అమెరికన్ జోడి టిటికి, ఇబుడవ సెట్‌ను కోల్పోవడంతో వోడిపోయింది

రామనాథన్ కృష్ణన్, బ్రెజిల్‌కు చెందిన థామస్‌కోల్‌లు కలసి, అమెరికాకు చెందిన కోల్ గ్రేబ్లిన్, మార్టి రెయివ్‌లతో మొత్తం అయిదుసెట్‌లు ఆడారు.

మొదటి వాలుగుసెట్లలోను రెండు జట్లకు చెరి రెండు సెట్లు లభించాయి. నాల్గవసెట్‌లో కృష్ణన్‌జట్టు 14 గేములు, గ్రాబ్లిన్‌జట్టు 12 గేములు ఆడారు.

స్కోరు: 6—3, 4—6, 7—5, 12—14, 6—4.

ఈ చెల్టన్ పోటీలో మొత్తంమీద అమెరికన్లే ఆధిక్యతను సంపాదించుకొన్నారు.

పురుషుల సింగిల్స్‌లో అమెరికన్ ఆటగాడు డి రాల్స్టన్, బి పి గ్రాబ్లర్ (అమెరికా)ను 6—2, 6—2 గేములతోను, స్త్రీల సింగిల్స్‌లో ఎన్ రిక్ (అమెరికా), ఇస్టర్కీర్క్ (బ్రిటన్)ను 7—5, 6—2 గేములతోను వోడించారు.

పడక పందెంలో పాల్ నిహిల్ గెలుపు

లండన్, జూన్ 13: ఎవెర్‌లో జరిగిన 20 మైళ్ళ పడక పందెంలో పాల్‌నిహిల్, ఆ మొత్తం దూరాన్ని 2 గంటల 44 నిముషాల మూడు సెకన్లలో పడని పరుగుగా మూడవసారి కూడా ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకొన్నాడు. టోక్యో ఒలింపిక్ పోటీలో పడక పందెంలో నిహిల్‌కు రజతపతకం లభించింది.

హాకీ ఫైనల్స్‌లో పంజాబ్ పోలీస్ జట్టు

భోపాల్, జూన్ 13: శ్రీ జైదుల్లా ఖాన్ గోల్డ్‌కప్ హాకీ పోటీల సెమీఫైనల్స్‌లో పంజాబ్ పోలీసుజట్టు నిన్న భోపాల్ భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం జట్టును 2—0 గోలుతో వోడించి ఫైనల్స్‌కు చేరుకొన్నది.

ప్రతి 50 గజాలకు పోలీసు కానిస్టేబుల్

విజయవాడలో ట్రాఫిక్ కంట్రోలుకు కొత్త ఎస్.పి పొన్నయ్యచే ఏర్పాటు

విజయవాడ, జూన్ 13: ట్రాఫిక్— నియంత్రణ అక్కడే మరమ్మతు చేసే ప్రమాదాలు అనేవి రెండూ విజయవాడ పట్టణంలో పెద్ద సమస్యలు ఈ సమస్యను పరిష్కరించటానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, పత్రికలు సంయుక్త కృషి చేయాలి అని కృష్ణా జిల్లా కొత్త పోలీసు సూపరింటెండెంటు శ్రీ టి పొన్నయ్య ఈ ఉదయం ప్రభుత్వ అతిథి గృహంలో జరిగిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రకటించారు

జాదవు, వ్యభిచారము, లౌడ్‌స్పీకర్‌మోత టెలిగ్రాఫ్ తీగల దొంగతనం, ముసాఫరతలు, మొదలగు ఇతర సమస్యలను కూడా జయప్రదంగా పరిష్కరించటానికి ప్రజా సహకారాన్ని ఆయన అర్థించారు ట్రాఫిక్ సమస్య పరిష్కారమార్గం మాచిమ్తూ విజయవాడలో రోడ్లు వెడల్పు తక్కువ కావటంతో యీ సమస్యమరీ తీవ్రరూపం దాల్చిందన్నారు వెడల్పుగా ఉన్న రోడ్లను మూడు భాగాలుగా విభజించి ఆటు యిటు పోలీసులను వరుసగా పెట్టి కాలినడకలు, సైకిల్, రిక్షా, బండ్ల రాకపోకలకు మధ్య వేగంతో పోయే వాహనాలకు కేటాయించటం ప్రస్తుతం ప్రయత్నం చేస్తామన్నారు. 50 గజాలకు ఒక పోలీసును పెట్టి రోడ్లలో ట్రాఫిక్ క్రమం చేయటమే కాక ట్రాఫిక్ ప్రజలలో వెంకొల్పటానికి ప్రయత్నం చేస్తామన్నారు. పోలీసుల సహాయంతో విద్యార్థులు కాని హోంగార్డులు కాని , నేషనల్ కేడెట్లు, స్కౌట్స్ యీ యువజన సంఘ సభ్యులు మొదలగు వారు పూనుకొని కొన్ని కొన్ని రోడ్లలో ట్రాఫిక్ క్రమబద్ధం చేయటానికి కృషి చేస్తామన్నారు వెడల్పు తక్కువ రోడ్లను రెండు భాగాలు చేసి మధ్యలో పోలీసులను పెట్టి ఒక వైపు పోవటం , ఒకవైపు రావటంచేయటం చేస్తామన్నారు.

ప్రమాదాలు అరికట్టే విషయంలో వాహనాల వేగం క్రమబద్ధం చేయటానికి మూడు వాలుగుముఖ్య కేంద్రాలలో పోలీసు ఉద్యోగులు వరసగా వాహనాల వేగం తగ్గించేట్టు చేయటం చేసి తద్వారా డ్రైవర్లలో వేగం క్రమబద్ధం చేసే అలవాటు కలిగిస్తామన్నారు

రోడ్ల మధ్య గుంటలు తవ్వబడి లారీలు లకు రావడం ఇది ముదటిసారి.

శ్రీ పొన్నయ్య యీ నెల 2 వ తారీఖు మచిలీపట్నంలో ఛార్జి తీసుకున్న తరువాత విజయవాడలో మొట్టమొదటిసారిగా పత్రికా ప్రతినిధులు యీ రో

వియత్నాం సమస్య పరిష్కారపద్ధతి: శాస్త్రి - పియర్సన్‌ల ఏకీభావం

ఏ పక్షాన్ని విమర్శించకుండా దౌత్యస్థాయిలో కృషికి నిర్ణయం

అట్టావా, జూన్ 12

వియత్నాం సమస్యను పరిష్కరించడానికి బాహాటంగా ఏదో ఒక పక్షాన్ని మెచ్చుకుంటూ రెండవ పక్షాన్ని విమర్శించటం ముఖ్యంగా దని ప్రాథమిక లక్ష్యాలయిన పోరాట విరమణ, సైనిక పరిష్కారంకంటే రాజకీయ పరిష్కారం సాధించటం, ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ప్రభుత్వస్థాపనకు కృషిచేయటం అవసరమని భారత ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, కెనడా ప్రధాని శ్రీ లెస్టర్ పియర్సన్‌లు జరిపిన చర్చలలో అంగీకరించారు

ఉత్తరవియత్నాంలో బాంబుల ప్రయోగం కొనసాగినంతకాలం వియత్నాం సమస్యపై శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి, శ్రీ లెస్టర్ పియర్సన్ అంగీకరించినట్లు పి టి ఐ వివేకరి తెల్పాడు.

అయితే ఉభయపక్షాల వైఖరిలో కొంత తేడా ఉన్నదనీ, బాంబులు వేయటం మానుకోవాలని భారత దేశం మాచించగా, తాత్కాలిక విరుపుదల అవసరమని కెనడా అభిప్రాయపడుతున్నదనీ ఆయన వివరించారు

మరోకపక్క బాంబుల ప్రయోగాన్ని తాత్కాలికంగా నిల్పటం అవసరమని తమ దేశం భావిస్తున్నదనీ, సంప్రదింపులు ప్రారంభమయ్యేట్లు చేయడానికి దవుత్య వర్గాలకు ఈ పద్ధతి ఉపయోగపడుతుందనీ ఆయన వివరించారు

కెనడా ప్రధాని శ్రీ పియర్సన్ తమ దేశం భావిస్తున్నదనీ, సంప్రదింపులు ప్రారంభమయ్యేట్లు చేయడానికి దవుత్య వర్గాలకు ఈ పద్ధతి ఇష్టమైనదనీ ఆయన వివరించారు

అయితే ఆటు కెనడా పక్షంవారు కాని, ఇటు భారతీయ పక్షం వారు కాని ఈ విషయాన్ని ధృవపరచలేదు వరికదా ఎలాంటి వ్యాఖ్య చేయలేదు యుద్ధం, శాంతి సమస్యలకుగాని, ఇష్టపడ్డట్టుగా లోపవుతున్న వియత్నాం ప్రజల వంక్టేమం సమస్యకుగాని బాహాటంగా సాపాపోతమైన ప్రకటనలు చేయటంవల్ల ప్రయోజనం ఉండదని ఉభయ దేశాల నాయకులు అభిప్రాయపడుతున్నారు. కానుపిందే దవుత్యస్థాయిలో ప్రశాంతమైన కృషి అని కూడా వారు భావిస్తున్నారు

భారత ప్రధానికి శ్రీ పియర్సన్ యిచ్చిన విందు వందర్భంలో జరిగిన చర్చలలోనూ యిద్దరు ప్రధానులు రెండుపార్శ్వాల విడిగా జరిపిన చర్చలలోను రెండు దేశాలు వియత్నాం సమస్యను పరిష్కరించడానికి దవుత్య స్థాయిలో ప్రయత్నాలు చేయాలనీ ఇరు పక్షాల మధ్య సంభాషణలకు కృషి చేయాలనీ అంగీకరించారు.

ఈ విందు జరిగే ముందు శ్రీ పియర్సన్ ఒక గోష్ఠిలో ప్రసంగిస్తూ తమ సంభాషణలవల్ల ఒకరి అభిప్రాయాలు మరొకరు చక్కగా తెలుసుకొన్నామని అన్నారు

ఇరువురు ప్రధానులు విన్న రెండు పార్శ్వ సమావేశమైనారు ఈ రెండు సమావేశాలు రెండు వందల విముషాలపేపు జరిగినవి చివరి ముప్పయి విముషాలు ప్రధానులు ఏకాంతంగా చర్చలు జరిపారు.

వియత్నాం సమస్యలతోబాటుగా శ్రీ శాస్త్రి శ్రీ పియర్సన్‌లు అణ్వస్త్రాల విల్పలు, విరాయుధీకరణ, సమితి సమస్యలు, చైనా—పాకిస్థాన్‌తో భారత్ ఎదుర్కొంటున్న సమస్థితి, భారత ఆర్థికాభివృద్ధిలో చిక్కులు, వైదారం లండన్‌లో జరిగే కామన్వెల్త్ ప్రధానుల సమావేశం, అల్జీర్స్ సమావేశం మొదలయిన అంశాలు చర్చకు వచ్చాయి

వియత్నాం సమస్యలో ఏదో పక్షం వైఖరి పరియైనదనీ, మరొకపక్షం వైఖరి తప్పు అని బహిరంగ ప్రకటనలు చేయటంకాక ఈసమస్య మ పరిష్కరించేందుకు నిర్మాణాత్మకమైన కృషి చేయాలని ప్రధానులిద్దరూ అంగీకరించారు

వియత్నాం సమస్యకు పరిష్కారం పాదింపజాలంటే అక్కడి విద్రోహ చర్యలన్నీ నిలిచిపోవటం అవసరమనీ, ఆ సమస్యకు సైనికపరిష్కారంకాక రాజకీయ పరిష్కారం పాదించడం ఎంతో ముఖ్యమనీ, అక్కడి ప్రజలకు తమ కిష్టమైన ప్రభుత్వాన్ని ఎన్నుకొనే హక్కుండాలనీ ప్రధానులు భావిస్తున్నారు

అమెరికా విధానం బాగా తెలిసిన కెనడా, రష్యా విధానం బాగుగా తెలిసిన భారత దేశం వియత్నాం సమస్యలోని భాగస్వాములైన హనోయ్, పెకింగ్, మాస్కో, అమెరికాలు చేయవలసిందేమిటో యిరు పక్షాలు ఒకరి కొకరు తెలియజెప్పుకొన్నారు

పాకిస్థాన్‌లో భారత దేశపు సంబంధాలు, కచ్ వివాదం కెనడా పక్షంవారు ప్రస్తావించి ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకొనగలరనే ఆశాభావం వెలిబుచ్చుతూ, దానికై తాము చేయగలిగిందంతా చేయగలమని హామీ యిచ్చారు

భారత విధానాన్ని శ్రీ శాస్త్రి పునరుద్ఘాటించారు ఈ సమస్యలో భారత దేశం ఎంత వాస్తవికతో పరిష్కారానికి కృషిచేస్తున్నదో ఆయన విశదీకరించారు శ్రీ విల్సన్ సూచనలను భారతదేశం అంగీకరించిందని పాకిస్థాన్ అంగీకరించలేదని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు

స్థానిక దినపత్రిక ప్రచురించిన ఒక అనుబంధ సంచికలో కచ్ సమస్యపై భారత వైఖరిని విశదీకరించడం జరిగింది

దీనికి పాకిస్థాన్ రాయబార కార్యాలయం ఆక్షేపణ తెలుపుతూ యిటువంటి వర్గ అవాంఛనీయమని పేర్కొని శ్రీ శాస్త్రి వర్యటనపై కలిగిన ఆనందదాయక వాతావరణాన్ని కొంత కలుషిత పరిచింది అయితే పాక్ ఆక్షేపణను కెనడా ప్రభుత్వం త్రోసిపుచ్చింది

పత్రికా విశేషరుం సమావేశంలో ఒక విశేషరి పాక్ అభిప్రాయాలను వివరీకరించాలని ప్రయత్నించగా కెనడా అధికారి నిరాకరించారు.

భారత ప్రతినిధి ఒకరు ప్రసంగిస్తూ పత్రికను గాని అనుబంధాన్ని గాని భారత ప్రధాని చూడనేలేదని అన్నారు ఈ అనుబంధంలో కచ్ ప్రాంతంలో పాకిస్థాన్ దురాక్రమణ జరిపిందని నిరూపించడానికి స్వాతంత్ర్యం ముందు జరిపిన వర్తమానాలు, భారత దేశంలో యిదివరకే ప్రచురించబడిన సమాచారం ఉన్నది.

ఈ విషయంలో కెనడా ఎటూ మొగ్గకుండా మిన్నకుండటానికి కారణం ఉన్నది గతంలో భారత విధానాన్ని, భారత దేశాన్ని కెనడాలో ఉండగా శ్రీ ఆయాబ్‌ఖాన్ శ్రీ భుట్టోలు విమర్శించినప్పుడు గూడా కెనడా ఏ పక్షంవేపు మొగ్గు చూపలేదు.

భారత అభివృద్ధి సమస్యగురించి కూడ శ్రీ శాస్త్రి, శ్రీ పియర్సన్‌లు చర్చలు జరిపారు విదేశీ సహాయం కొరకు భారత్ చేస్తున్న ప్రయత్నాలు చర్చకు వచ్చాయి కొన్ని దేశాలవలెగాక భారత్‌కు కెనడా చేస్తున్న సహాయం పట్ల కెనడా ప్రజల పార్లమెంటులోనే గాక భారత దేశం ఆ సహాయాన్ని సద్వినియోగ పరుస్తున్నందుకు సంతోషం ప్రకటిస్తున్నారు భారత దేశానికి సహాయం చేస్తున్నందుకు కెనడా స్వలాభాలను పాదించుకోవ ప్రయత్నించటం లేదు

కెనడా చేస్తున్న విదేశీ సహాయం పెంపొందించడానికి శ్రీ పియర్సన్ ప్రభుత్వం కృషి చేస్తుంది ఈ విషయంలో స్పష్టంగా నిర్ణయాలు చేసిన సమ్మట కాని వారు భారత దేశానికి చేయగల సహాయంలో నిర్దుష్టంగా ఏదీ చెప్పలేరు అదీకాక యిప్పుడే తమకు కెనడా మంత్రివర్గాన ప్రణాళికలో ఏ మేరకు సహాయం అందవచ్చునో భారత దేశం పూహించ చేయడల్పుకొనలేరు.

అయినప్పటికీ చర్చలలో ప్రధాని శ్రీ శాస్త్రి యీ విషయం ప్రస్తావించారు భారత ఆర్థిక ప్రణాళికల పట్ల కెనడాకు గల ఆసక్తిని శ్రీ పియర్సన్ వివరీకరించి సహాయానికి వాగ్దానం చేశారు

ఆటు తరువాత నేడు శ్రీ శాస్త్రి కెనడా వాణిజ్యమంత్రితోను, ఆర్థిక రక్షణశాఖ మంత్రులతోను చర్చలు జరిపారు

అణ్వస్త్రాల విల్పల గురించి విరాయుధీకరణ గురించి యిద్దరు ప్రధానులు చర్చలు జరిపారు. ఈ విషయంలో భారత విధానం గురించి శ్రీ శాస్త్రి వివరించారు అణ్వస్త్రాలను తయారు చేయరాదని భారత విధానం గురించి శాస్త్రి వివరించగా శ్రీ పియర్సన్ తమ పార్శ్వం ప్రకటించారు సమితి విరాయుధీకరణ సంఘం లో భారత దేశం చేసిన ప్రకటన శ్రీ శాస్త్రి వివరీకరించారు

ప్రసంగంలో అన్ని దేశాలు విరాయుధీకరణను పాటించగలవనీ, కొన్నే భృకు ప్రసంగంలో ఎక్కడా అణ్వస్త్రాలు ఉండబోవనే భావంతో భారత దేశం అణ్వస్త్రాల తయారీకి విముఖంగా ఉన్నదని కెనడా భావిస్తున్నది. అయితే ఈ పరిస్థితికి భిన్నం కలిగినే తమస్థితిని తిరిగి భారతదేశం పునర్విమర్శించుకొంటుంది

భారత దేశం ఒక పట్టిష్ట దేశంగా ఉండవలసిన అవసరతను గురించి శ్రీ శాస్త్రి కెనడా ప్రధానికి వివరించారు అణ్వస్త్రాల తయారీలో చైనాను భారతదేశం అనుసరించక పోయినా దీనిని బట్టి భారతదేశం ఒక బలహీన దేశంగా ఉండి పోదని శ్రీ శాస్త్రి వివరించారు. అయితే కెనడాకుండి ఎట్టి ఆయుధ సహాయాన్ని శ్రీ శాస్త్రి కోరలేదు

సమితిలోగల పరిస్థితి తిమిగురించి ఇద్దరు ప్రధానులు చర్చలు జరిపారు శాంతి రక్షణకు సమితి కార్యాచరణ పరిశీలించవలసి చర్చకు జరిపారు ఈసమస్యను వచ్చే సెప్టెంబరులో సమితి సర్వ సభ్య సమావేశం జరిపే లోపల పరిష్కరించవలసిన అవసరతను గురించి యిద్దరు చర్చించారు

వియత్నాం గురించి ఆగ్నేయాసియా పరిస్థితి గురించి యిద్దరు ప్రధానులు జరిపిన చర్చలలో ఇండోచైనా కంట్రోలు కమిషన్‌లో కొన్ని దేశాలు చెల్లించవలసిన బకాయిలు వివులంగా చర్చించారు చైనా రెండు మూడు సంవత్సరాలుండి బకాయిలు చెల్లించుట లేదు, అట్లాగే రష్యా, బ్రిటన్ ప్రస్తుతం బకాయిలు చెల్లించవలసి ఉన్నది. ఈ కమిషన్‌ల పై కెనడా భారత్ పాలెండు లు భర్చుపెట్టిన మొత్తాన్ని తిరిగి రాబట్టుకొన దానికి యిరు దేశాలు ప్రయత్నం చేయాలని అంగీకరించారు.

వియత్నాం పై కెనడా భారత దేశాల వైఖరులో ఎటువంటి మార్పు లేదని అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు

కెయిలోన్ ఆరబ్‌రిపబ్లిక్ అధ్యక్షునితో ప్రధాని శ్రీ శాస్త్రి మంతనాలు జరిపారు. (యు. పి. ఐ)

దక్షిణ వియత్నాంలో

దాంగ్ క్యాయ్‌వద్ద భీషణ సమరం: 1300 మంది మృతి

సాంగ్‌బె రేడియోస్టేషన్ గెరిల్లాల స్వాధీనం

డాంగ్ క్యాయ్, జూన్ 12

కమ్యూనిస్టు గెరిల్లాలు నేడు జరిపిన కొత్త దాడిలో ఒక అమెరికన్ జెట్‌విమానాన్ని కూల్చివేశారు. ఈ ప్రాంతంలో గతవారంరోజులుగా జరుగుతున్న సంకుల సమరంలో ఉభయపక్షాల మొత్తం 1300 మంది మరణించినట్లు అంచనా వేయబడింది.

సుమారు 500 వీట్‌కాంగ్ గెరిల్లాలు వందలాది దక్షిణ వియత్నాం సైనికులపై పెద్ద ఎత్తున దాడి జరిపినట్లు అమెరికా సైనిక ప్రతినిధి చెప్పారు.

సైగాన్‌కు ఈశాన్యంగా 70 మైళ్ల దూరంలో వున్న సాంగ్‌బెవద్ద ప్రభుత్వ స్థావరం గెరిల్లాలు దాడి జరిపినవని, రేడియో స్టేషన్ స్వాధీనం చేసుకుని ప్రసారాలు ప్రారంభించినవని తెలియవచ్చింది

డాంగ్‌క్యాయ్ డామ్‌కి ఉత్తరంగా 20 మైళ్ల దూరానవారంరోజులుగాజరుగుతున్నపోరాటంలో ప్రభుత్వానికి చెందిన 108 మంది సైనికులు మరణించారు 46 మంది గాయపడ్డారు 12 మంది కనపడడంలేదు ఈ సంఘటనలో ముగ్గురు అమెరికన్లు మరణించారని, 15 మంది గాయపడ్డారని, 15 మంది కనపడడంలేదని తెలుస్తోంది

700 మంది వీట్ కాంగ్ దళాలు మరణించినట్లు దక్షిణ వియత్నాం సైనిక వర్గాలవారు అంచనా వేశారు

హనోయ్‌కి సైబుతిగా 210 మీలో మీటర్ల దూరంలో జరిపిన దాడులలో పెక్కు ఉత్తరవియత్నాం సైనిక స్థావరాలను అమెరికా విమానాలు నేడు పూర్తిగా విధ్వంసం చేసినవని అమెరికా సైనిక వర్గాలవారు నేడు ప్రకటించారు

మొత్తం 25 అమెరికా విమానాలు ఈ దాడులలో పాల్గొన్నవి మూడు భవనాలు, ఒక సమాచార కేంద్రం, బారజాన్‌లపై 30 టన్నుల బాంబులువేసి వాటిని పూర్తిగా ధ్వంసం చేసినారని వారు చెప్పారు.

మరో దాడిలో అమెరికా విమానాలు హనోయ్‌కి వాయవంగా 220 కి మీటర్ల దూరంలోవున్న లోడ్డువంతెనపై దాడిజరిపి, దానికి నష్టం కలిగించినవి

భూమి తనఖాబ్యాంకుకు 75 లక్షల ఋణం

ఇవ్వడానికి తిరుపతి దేవస్థానం నిరాకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 12 రాష్ట్ర భూమి తనఖా బ్యాంకు మూడు వాయిదాలలో 75 లక్షల రూపాయలను అప్పుగా యివ్వటానికి తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి నిరాకరించింది. వడ్డీ తక్కువ అనే మిషతో యీ అప్పు నిరాకరించబడినట్లు బ్యాంకు అధికారి ఒకరు చెప్పారు.

దిగువ కోస్తా పై ఆసక్తిని అభివృద్ధి పరిచేందుకు బ్యాంకు యీ అప్పును కోరింది స్టేటుబ్యాంకు, యితర వాణిజ్య సంస్థలు తమ తీసుకొన్న ఋణాలకు 7 శాతం వడ్డీ ఇస్తుండటం చేత బ్యాంకు యివ్వ జూపిన వడ్డీ తక్కువ కాబట్టి యీ అప్పును యివ్వకూడదని తిరుపతి దేవస్థానం తెలియ జేసింది

దేవస్థానం వైఖరిని "వ్యాపారుల బుద్ధి" అని తీవ్రంగా విమర్శిస్తూ బ్యాంకు చేసిన ఎటువంటి సహాయమైనా అధికారోత్పత్తికి తోడ్పడగలదని ఆ అధికారి అన్నారు ఇది వరకటి అవిభక్త మద్రాసు రాష్ట్రంలో తిరుపతి దేవస్థానం తమ విధులను భూమి తనఖా బ్యాంకులలో పెట్టుబడి పెడుతూండేది. అయితే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన పిమ్మట యీ బ్యాంకులలో పెట్టుబడి పెట్టడం దేవస్థానం విరమించింది తమ డిబెంచర్లకు విరాలాలు వచ్చే మార్గాలు అన్నీ విపులమైన పిమ్మటబ్యాంకుతిరుపతిదేవస్థానాన్నిఆర్థించింది

వ్యవసాయదారులకు బ్యాంకు ఉదారంగా ఋణాలు ఇచ్చే పథకాలు, యీ బ్యాంకుపట్ల రాష్ట్ర ప్రభుత్వపు అంక్ష్య వైఖరివలన దెబ్బ తినే అవకాశం గలదు. ఈ బ్యాంకు చేపట్టిన అనేక కార్యక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వపు అధికారులు వోటమాటగా పాపభూతి ప్రదర్శించినా కార్యాచరణలో ముందుకు కదలటం లేదు. విధుల కొరకు బ్యాంకు అనేక చోట్లకు నిర్విరామంగా తిరుగవలసి వస్తున్నది.

అమ్మకం

జిడ్‌పోర్టు స్టేషన్‌వ్యాన్ 1952 మోడలు 12 హెచ్ పి. మంచి కండిషన్‌లోవున్నది అమ్మబడును. మైలేజి 25 మైళ్లు వచ్చును. క్వార్టర్లీ టాక్సు రు. 30–00 వివరములకు: P S R, కాఫీ & పక్కపాడి M F.G. Co, పి బి.నెం.143, ఫోన్‌నెం.2360 విజయవాడ 1

జాపీ పాకెట్ రేడియో

జపాన్ పాకెట్‌రేడియో వస్తోంది. పెద్దరేడియో వలెనే ధ్వనించును: ట్రాన్‌సిస్టర్స్, కాడ్ స్పీకర్లు అన్నియు గ్యారంటీ గలవి. జపాన్ తయారు. వదుగుతూ సంగీతం వినండి. స్వాధీనంగా ప్రపంచంలోని అన్ని కేంద్రాలుతప్పకవినవచ్చు వాడుటకు,వినుటకుసిద్ధంగా పంపబడును. టార్చి సెల్లుతో పనిచేయును. పైన చిన్నది. బరువులేదు. 3 యేండ్లు గ్యారంటీ, వెల PR—88 రు. 35 పిపిసి. ఛార్జీలు రు 4. రేడియో కేస్ రు. 5

Sulekha Traders (APD—88)
Beat No, 13, Aligarh.

సెంట్రల్ స్కూల్, తిరుపతి

తిరుపతియందు 28 జూన్ 1965 తేదీ నుండి ప్రారంభింపబోవు పై మ్యాలువందలి VI, VII, VIII, IX తరగతులలో ప్రవేశింపుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. సెంట్రల్ మ్యాలువందలి VI వ తరగతి ఆంధ్ర ప్రదేశ్ మిడిల్ స్కూలులోని VII వ తరగతితో సమానము అనియు ఇతరతరగతులకు కూడా యిదేవిధంగా ఉండునవియు గుర్తుంచుకొనగోరడమైనది. ఇతరవివరములకు ప్రిన్సిపాల్‌కు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, టి. టి. దేవస్థానములు, తిరుపతికి వ్రాసుకొనవలెను. ఈ పాఠశాలలో చేరుటకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు అనగా దేశరక్షణ దళములలో పనిచేయువారు, ఆల్‌ఇండియా సర్వీసులలో పనిచేయుఉద్యోగులు, పూర్తిగా కేంద్ర ప్రభుత్వముచే భరము ఖర్చు పెట్టబడు ఆటామమన్ మరియు సెమీ— ఆటామమన్ సంస్థలలో పని చేయువారు, ఉద్యోగ ధర్మము వలన స్థిరముగా ఒకచోట ఉండనివారియొక్కయు, స్థానికపౌరులయొక్కయు పిల్లలు దరఖాస్తు చేయవచ్చును పరీక్షప్రవేశములు పై న తెలిపిన వరుసక్రమములో యివ్వబడును.

టి.టి దేవస్థానములు
తిరుపతి ఎ. పి.
9—6—65
} బి. వరప్రసాదరావు
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

ఎ. ఎల్. సి. ఎం. హైస్కూల్, నాయుడుపేట, నెల్లూరు జిల్లా

పై పాఠశాలయందు ఈ క్రింద తెలిపిన ఉద్యోగములలో పనిచేయుటకు పాఠశాల ప్రస్తాండెంటువారిచే అభ్యర్థులమండి దరఖాస్తులు వెంటనే దాఖలు చేయగోరబడుతున్నవి.

1. శిక్షకులు (ఒక భాష) : అర్హతలు : బి. ఎడ్ లేక హైస్కూల్‌లో బోధించుటకు సమానమైన అర్హత.
2. జూనియర్ తెలుగు పండిట్ (ఒకభాష) విద్వాన్ లేక భాషాప్రవీణలో ఉత్తీర్ణత.

రిటైరైన టీచర్లు వయోవేలు చేసేమెంట్లలో పనిచేయుటకు అర్హత బున్నవారు కూడ దరఖాస్తు చేయవచ్చును. ప్రభుత్వ స్కేల్సు ప్రకారము వేతనము చెల్లింపబడును. ఉద్యోగులు శాయము చేయబడవచ్చును స్త్రీలు కూడ దరఖాస్తు చేయవచ్చును.

హెడ్‌మాస్టర్ అండ్ కరస్పాండెంట్

తాడికొండ గ్రామపంచాయతి,
(గుంటూరు జిల్లా)
టెండరు నోటీసు

తాడికొండ పంచాయతీలో యీ దిగువ సదరీంచిన పనిని చేయుటకు గ్రామపంచాయతీ 28—6—65 వ తేది పాయంకాలము 3 గంటల వరకు పంచాయతీ ఆఫీసువద్ద ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచేగాని, వారి అనుమతి పొందిన వారిచేగాని పిల్చు టెండర్లు నిర్ణీత పారములో తీసుకొనబడును. టెండర్లు అదే రోజు సాయంకాలము 3—30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమందు తెరువబడును. టెండర్లు వర్సంటేజి పద్ధతిపై పెట్టవలెను. టెండరు ఫారములు, షరతులు వగయిరా ఆఫీసు పనిచేయు కాలములో పొందవచ్చును. టెండరు ఫారము 1కి రు. 1—00 చెల్లించి పొందవచ్చును.

పని వివరము : S NO. 369 స్థలములో తాడికొండ గ్రామపంచాయతీ ఆఫీసు భవనము నిర్మించుట

ఎస్టిమేటు : రు. 33000
డిపాజిట్టు : రు. 1650

(సం) కె. పాపారావు,
తాడికొండ, కార్యనిర్వాహకాధికారి,
11—6—65

ప్రాథమిక విద్యాప్రమాణాల పెంపు: రాష్ట్రాల విద్యాధికారుల సూచన

శ్రీ వగర్, జూన్ 12: ప్రాథమిక విద్యా ప్రమాణాల పెంపుదలకు తీసుకోవలసిన పెక్కు చర్యలను వివిధ రాష్ట్రాల విద్యా సంస్థల డైరెక్టర్లు సిఫార్సు చేశారు.

ఈ విద్యాసంస్థల డైరెక్టర్లు బాలుగురోజుల సమావేశం విన్న ఇక్కడ ముగిసింది. దేశంలోని అన్ని ప్రాంతాలనుంచి విద్యా సంస్థల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరైనారు.

పాఠ్యప్రణాళిక, పాఠ్య పుస్తకాల తీరు అధ్యాపకులకు పునశ్చరణ తరగతులకు అవలంబించవలసిన మార్గాలను గురించి విమర్శించారు.

పాఠశాలలో హాజరు పెంపొందించే విధిత్రం నాణ్యత ప్రణాళిక కాలంలో నిర్ణీత ప్రాథమిక పాఠశాలలో ప్రయోగాత్మక పథకాలు ప్రవేశ పెట్టాలని సమావేశం సిఫార్సు చేసింది.

బోధన ప్రమాణాలు పెంపొందించడానికి ఉపాధ్యాయుడు ఉద్యోగంలో ఉండగా వేతనాల గరపాలని కరస్పాండెన్స్ కోర్సులు ప్రవేశపెట్టాలని కూడా సిఫార్సు చేసింది.

బలం సిపాసం విధిగా ఉత్పత్తి కావలసిన అవసరతను కూడా వారు పేర్కొన్నారు.

ప్రాథమిక దశలో శాస్త్రీయ విద్యాబోధన పెంపొందించాలని కూడా వారు సూచించారు.

ఒరిస్సా ఎన్నికలు

కామరాజ్ వివరణ

భువనేశ్వర్, జూన్ 12:

ఒరిస్సా శాసనసభ ఎన్నికలను 1966 మధ్యలో నిర్వహించాలా లేక 1967 సార్వత్రిక ఎన్నికలతో బాటు జరపాలా ? అన్న విషయమై కేంద్ర ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోవలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నే డిక్కడ పత్రికా వారికి చెప్పారు.

ప్రస్తుతం ఈ సమస్య పార్టీ పరిశీలనలో లేదని, పార్టీ ముందుకు వచ్చి నప్పుడు పరిశీలింప బడగలదని ఆయన అన్నారు.

ఒరిస్సా తిరుగుబాటు కాంగ్రెస్ నాయకులతో చర్చలు కొనసాగుతాయని ఆయన అన్నారు.

పార్లమెంటు సభ్యుడు డాక్టర్ హెచ్. కె. మహతా తిరుగుబాటు కాంగ్రెసు నాయకులు ఆయనను కలుసుకొని విడిగా ఆయనతో రహస్య సమావేశం జరిపారు.

ఒరిస్సా కాంగ్రెస్ వ్యవహారాలపై తనతో చర్చించడానికి ఒరిస్సా కాంగ్రెసు నాయకులు ఢిల్లీలో కాని, మద్రాసులో కాని తమను (కామరాజును) కలుసుకొనగలరని డాక్టర్ మహతా చెప్పారని శ్రీ కామరాజ్ పత్రికల వారికి తెలిపారు.

తిరుగుబాటు కాంగ్రెసువాదులు నిర్వాటు చేసిన సంఘాల కార్యకలాపాలను గురించి శ్రీ కామరాజ్ ప్రస్తావిస్తూ, విధివా నిర్ణయం తీసుకొనడానికి ముందు ఈ కార్యకలాపాలను గురించి జాగ్రత్తగా పరిశీలించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

కాంగ్రెస్ కార్యవర్గం వచ్చే సమావేశంలో ఒరిస్సా కాంగ్రెస్ వ్యవహారాలను గురించి చర్చించే విషయం, ముందు జరిగే పరిణామాలపై ఆధారపడి వుంటుందని ఆయన తెలిపారు.

ఒరిస్సా కాంగ్రెస్‌లో సామరస్య సాధనకు జరిపిన ప్రయత్నం విఫలమయినట్టు భిన్న చేసిన ప్రకటనవల్ల మంత్రివర్గ పక్షంవారు తిరుగుబాటువర్గంవారి మధ్య వచ్చిన కక్షలకు అవకాశాలు చేటుబ్బి కాదని, అప్పుడు నిర్ణయించిన కోవలసిన తిరుగుబాటు వర్గంవారని ఆయన అన్నారు,

తిరుగుబాటుదారులు కాంగ్రెసులోనే వుండి పంచను పటిష్టం చేయాలన్నదే తన వాంఛ అని ఆయన అన్నారు.

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ, రాష్ట్ర కాంగ్రెస్ శాసన సభ పార్టీల సంయుక్త సమావేశం ఆమోదించిన తీర్మానం ప్రతినిధి కాస్త తిరుగుబాటు దారులపై క్రమశిక్షణ చర్య ఎప్పుడు తీసుకుంటారని ఒక విలేఖరి ప్రశ్నించారు.

అఖిల భారత కాంగ్రెస్ సభ్యులకు సంబంధించినదే యీ సమస్య ఎ. ఐ. సి. సి. ముందుకు రానవసరం లేదని, ఎ. పి. సి. సి. సభ్యులకు సంబంధించినప్పుడు చర్యల తీసుకొనడానికి ముందు పార్టీ సభ్యులు వారిలో వారు పర్దుబాటు చేసుకొనడానికి కొంత వ్యవధి ఇవ్వబడగలదని శ్రీ కామరాజ్ వివరించారు.

హైదరాబాద్, జూన్ 11: ఆంధ్రప్రదేశ్ జిల్లా గెజిటీర్ల ఎడిటోరియల్ బోర్డులో సభ్యుడుగా ప్రణాళికాశాఖలోని ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఎల్. ఎస్. గుప్తా నియమితులైనారు.

నాగభూమిలో

కాల్పుల విరమణ గడువు పెంచాలి

స్కాట్ విజ్ఞప్తి

షిల్లాంగ్, జూన్ 12. నాగభూమిలో ప్రస్తుతి కాల్పుల విరమణ శాలవరిమితి జూలై 15 తో ముగిసినప్పుడు, ఈ ఒప్పందాన్ని మరి మూడు నుంచి ఆరు నెలలకు పొడిగించాలని రెవరెండ్ మైకేల్ స్కాట్ భారతప్రభుత్వాన్ని కోరారు.

నాగభూమి శాంతి సంఘం సభ్యుడైన రెవరెండ్ మైకేల్ స్కాట్ నే డిక్కడ పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ అస్వస్థత కారణంగా శ్రీ బి. పి. చాలిహా శాంతి చర్చలలో పాల్గొన జాలనందువల్ల చర్చల పురోగతితో సంబంధం లేకుండా ఈ కాల్పుల విరమణ ఒప్పందం పొడిగించాలన్నారు.

శ్రీ బి. పి. చాలిహా(అస్సాం ముఖ్యమంత్రి) శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌లు శాంతి సంఘంలోని ఇతర సభ్యులు శ్రీ చాలిహాకు స్వల్పంగా గుండెపోటు వచ్చిన కారణంగా ప్రస్తుతం శ్రీనగరలో చికిత్స పొందుతున్నారు.

ఈ ఒప్పందాన్ని పొడిగించాలని కోరుతూ శాంతి సంఘం సభ్యుల తరపున భారత్ ప్రభుత్వానికి, అజ్ఞాత నాగనాయకులకు తాను లేఖ వ్రాశానని ఆయన చెప్పారు.

శాంతి చర్చలు పునః ప్రారంభించడానికి ముందు తన సోదరుడు ఫీజోతో సంప్రతింపుల నిమిత్తం లండన్ వెళ్లిన కెవిలే తిరిగి వచ్చేవరకు చేచి వుండడం మంచిదని అజ్ఞాత నాగనాయకులు భావిస్తున్నారని శ్రీ స్కాట్ చెప్పారు.

నాగభూమిలో ఒప్పందానికి శాంతి సంఘం చేసిన ప్రతిపాదనపై ఫీజోను దర్శించడానికి లండన్ వెళ్లిన శ్రీ ఎవే ఈ నెలలో భారత్‌కు తిరిగి వచ్చే అవకాశంలేదని భావించబడుతున్నది.

స్థానిక అనుపత్రిలో చికిత్స పొందుతున్న రెవరెండ్ స్కాట్ రెండు రోజులలో కోహిమా వెడతారు.

కోహిమానుంచి విన్న ఇక్కడికి వచ్చిన బాప్టిస్ట్ చర్చి నాయకులు కెనత్‌కెర్స్టా, అయిల్ మిజన్‌లు స్కాట్‌ను కలుసుకొని నాగభూమి సమస్యపై తాజా పరిస్థితి గురించి ఆయనకు వివరించినట్లు తెలుస్తున్నది.

నాగార్జున కొండపై మ్యూజియం

హైదరాబాద్, జూన్ 11: నాగార్జున కొండపై ఏర్పాటు చేస్తున్న మ్యూజియం దాదాపు పూర్తి కావచ్చింది. దీనిని త్వరలో ప్రారంభిస్తారు.

నాగార్జున కొండవద్ద జరిగిన త్రవ్వకాలలో బయటపడిన వాటిలో ఈ క్రింది వాటిని పునరుద్ధరించి మ్యూజియంలో ఉంచారు.

(1) విశ్వవిద్యాలయం,
(2) స్టేడియం,
(3) స్నాన మట్టాలు,
(4) పింపాళ విహార్,
(5) మహా స్థూపం,
(6) అశ్వమేధ.

హైదరాబాద్‌వద్ద రామాపురంలో నగల చోరీ

హైదరాబాద్, జూన్ 11 : ఇక్కడికి 50 మైళ్ల దూరంలో ఉన్న జోగిపేట వద్ద రామాపురం గ్రామములో సోమవారం రాత్రి పలుగురు వ్యక్తులు తుపాకులతో టార్చి లైట్లతో ఒకరింట్లో ప్రవేశించి, ఆ ఇంట్లో ఉంటూన్న ఒక స్త్రీని హింసించి ఆమె నగలను దోచుకువెళ్లినారు.

ఇంట్లోనారిని బెదరించేముకు ఆ పలుగురు వ్యక్తులలో ఒకడు గాలిలో తుపాకీని రెండుసార్లు పేల్చారు.

రైల్వే పనివారల "సమ్మె" హక్కు

హైద్రాబాదు, జూన్11: రైల్వే పనివారలకు వారికిగల సమ్మె హక్కును వదులుకుంటే, "విట్లీ కవున్సిల్" లో పాల్గొనే అవకాశాలను కల్పిస్తామని ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను, అఖిల భారత రైల్వేపనివారల సమస్యా తిరస్కరించినట్లు, శ్రీ పీటర్ అల్వారెస్ ప్రకటించారు.

అఖిల భారత రైల్వే పనివారల సమస్యా ప్రధాన కార్యదర్శి, ఎం. పి. అయిన శ్రీ పీటర్ అల్వారెస్, ఆ సమస్యా, వర్తనస్థమందలి వాల్రోలలో ఆదివారంనాడు చేసిన తీర్మానాన్ని నేడు పత్రికలకు విడుదల చేశారు.

సమ్మె చేయడం అనేది ప్రజాస్వామ్య దేశంలో ఉండే ప్

తపాలా కార్యాలయాలలో పనులకు కాలపరిమితి

నిర్ణయించేందుకు దర్యాప్తు సంఘాన్ని నియమించాలని శ్రీకాకుళం సభ సూచన

(స్వకీయ విలేఖరి) శ్రీకాకుళం, జూన్ 11

తపాలా కార్యాలయాలలో జరుగుతున్న వివిధ పనులకు కాల పరిమితులను నిర్ణయించేందుకు దర్యాప్తు సంఘాన్ని నియమించాలని కోరుతూ ఆంధ్ర సర్కిల్ మూడవ తరగతి తపాలా ఉద్యోగుల 10వ వార్షిక మహాసభలో తీర్మానించారు.

అఖిలభారత తంతి తపాలా శాఖోద్యోగుల సంఘం (మూడవ తరగతి) ఆంధ్ర సర్కిల్ వార్షిక మహాసభలు ఇక్కడ మూడు రోజులపాటు జరిగాయి. పోస్ట్ మాస్టర్ జనరల్ శ్రీ ఎ. స్వామిదాస్ 6వ తేదీ మహాసభను ప్రారంభించారు. 800 మంది ప్రతినిధులు హాజరయ్యారు. శ్రీ బి. కాంతారావు (ఎం. పి.) జాతీయ పతాకావిష్కరణ జరిపారు. శ్రీ పి. ఎస్ ఆర్ ఆంజనేయులు, శ్రీ ఎ. ఎస్ రావ్‌గారలు యూనియన్ జెండాకామ ఎగురవేశారు. శ్రీ ఎస్. ఎన్. నరసింహం మహాసభకు అధ్యక్షత వహించారు. అర్హిన సంఘం కార్యదర్శి శ్రీ పి. ఎస్. ఎస్. రాజా వార్షిక నివేదిక చదివారు. వివిధ సంఘాలకు చెందిన నాయకులు ప్రసంగించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ బి రామగోరేలరావు (ఎం. పి) స్వాగతం చెబుతూ ప్రత్యేక అత్యవసర పరిస్థితులలో కూడా, కూడారులు ప్రముఖపాత్ర వహిస్తున్నాయన్నారు. శ్రీకాకుళం డివిజన్‌లో తపాలా కార్యాలయ ప్రజా అవసరాలకు తగ్గట్లుగా విస్తృతం కాలేదని, శ్రీ రాజాగోపాలరావు పేర్కొన్నారు. పెద్దపెద్ద తపాలా కార్యాలయాలు శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఉన్నాయని, తద్వారా ప్రజలకు, సిబ్బందికీ కూడా ఇబ్బందిగా ఉందని ఆయన వివరించారు.

శ్రీ స్వామినాథన్ మహాసభను ప్రారంభిస్తూ సిబ్బంది సమస్యలపై ఎటువంటి చర్యలు తీసుకోవాలో ఈ సభద్వారా తెలుసుకోగలవన్నారు. ప్రజలకు కార్యాలు కలుగకుండేటందుకు చెప్పుకు మెయియామ తాము పరిశీలించవలసి ఉందని, శ్రీ స్వామినాథన్ తెల్పారు. కాశారు తపాలా కార్యాలయం నిర్మాణపనుల్లో ఉద్యోగులు, ప్రజల సమస్యలు తీరులేవని ఆయన చెప్పారు. స్థల సేకరణ జరిగిన తర్వాత భవనాలు నిర్మించగలమని శ్రీ స్వామినాథన్ హామీ ఇచ్చారు.

కార్యదర్శి శ్రీ ఎస్. ఎల్. పత్ర సింహం ప్రసంగిస్తూ నిధి నిర్వహణలో ఆధునాత సిబ్బంది ఎదుర్కొంటున్న సౌకర్యాలను వివరించారు ఉద్యోగుల మధ్య కొట్లాటలు సమభూతితో పరిశీలించవలసిందిగా ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. జీవన వ్యయం పెరిగినందున ఉద్యోగులు అర్హిత మైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని శ్రీ నరసింహం పేర్కొన్నారు.

తంతి తపాలాశాఖ ఉద్యోగుల జాతీయ సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ పి. ఎస్. ఆర్. ఆంజనేయులు ప్రసంగిస్తూ దామకవీనన్ నిపుణుల కమిషనుగా కరువుభత్యం పొందటంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. ఉద్యోగులు ప్రభుత్వం మధ్య వివాదాల పరిష్కారానికి సత్వరమే శాశ్వత సంప్రదింపుల యంత్రాంగాన్ని నిర్మాణం చేయవలసిందిగా శ్రీ ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు.

అఖిలభారత తపాలాశాఖోద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ ఎస్. రావ్, సర్కిల్ కార్యదర్శి శ్రీ టి. జయంత్, భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు శ్రీ పి. వారాయణరావుగారలు ప్రసంగించారు.

ఆంధ్ర సర్కిల్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎల్. నరసింహం, శ్రీయుతులు పి. ఎస్ ఆర్. ఆంజనేయులు. ఎ. ఎస్. రావ్, టి. జయంత్ గారలతో కలసి 7వ తేదీన ఇక్కడ శ్రీ ఎ. స్వామినాథన్ పత్రికకు రాయబారం వెళ్లి ఉద్యోగుల ఎదుర్కొంటున్న కొన్ని ముఖ్య సమస్యలను గురించి తర్చించారు.

వార్షిక నివేదిక, 1964—65 జమా ఖర్చులు ఆమోదించారు. ప్రమోషన్‌లు కరువుభత్యాలు మొదలైన సమస్యలు గురించి చర్చించారు.

తంతి తపాలా కార్యాలయాలలోని సిబ్బంది క్రమం సమానంగా చూడాలని, వారి వేతనాలు, యోగ్యతలు విషయంలో ఎట్టి వ్యత్యాసం చూపరాదని కోరారు

ఎక్స్ట్రా డిపార్టుమెంటు ఏజంట్ల విషయంలో రాజ్ సంఘం నిర్ణయాలను సమీక్షించేందుకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఒక కమిషన్ నియమించాలని కోరారు.

కార్యవర్గం ఎన్నిక

ఈ దినమున కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు శ్రీయుతులు ఎస్ ఎల్ నరసింహం (అధ్యక్షుడు) పి. టి వి శర్మ (ఉపాధ్యక్షుడు), టి. జయంత్ (కార్యదర్శి), ఎన్. రామలింగేశ్వరరావు, పి. పురుషోత్తమ రావు (సహాయ కార్యదర్శులు) ముంతాజ్ అహమ్మద్ (కోశాధికారి), కె ఆర్ మూర్తి (సహాయ కోశాధికారి), పి. రామమూర్తి (సర్కిల్ అర్గనైజింగ్ కార్యదర్శి).

శ్రీ పి ఎస్ ఎస్. రాజా వందన సమర్పణ చేశారు. వివిధ నిర్ణయాలు నిర్ణయాలు చేశారు.

శ్రీ పి ఎస్ ఆచార్య, శ్రీ జె వి సుబ్బారావుగారలు 7వ తేదీన ఇక్కడ శ్రీ స్వామినాథన్‌ను కలుసుకుని తపాలా సౌకర్యాల గురించి చర్చించారు. శ్రీకాకుళం రోడ్డు స్టేషనులో ఆర్. ఎం. ఎస్. కార్యాలయం నిర్మాణం చేయాలని, రైల్వే స్టేషన్‌నుంచి శ్రీకాకుళం పోస్టాఫీసుకు రావడానికి రెండు కిటాలను నిర్మాణం చేయాలని చెప్పారు.

తగు విధముగా సహాయం చేస్తామని శ్రీ స్వామినాథన్ హామీ ఇచ్చారు

రాష్ట్ర సంగీత వాయిద్య కళాకారుల మహాసభ

తాడేపల్లిగూడెం జయప్రదంగా నిర్వహణ

తాడేపల్లిగూడెం, జూన్ 10 : ఆంధ్ర ప్రదేశ్ సంగీత వాయిద్య కళాకారుల మహాసభలు గత 7, 8 తేదీలలో ఇక్కడ జరిగినవి. రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు కళాకారులు ప్రాచీన సంస్కృతి అకాడమీద్వారా అభివృద్ధి పరచుకుని ప్రగతి సాధించాలని శ్రీ అప్పారావు ఉద్బోధించారు. పూర్వంమంచి దేవాలయాలు సంగీత మంగళ వాయిద్యములకు ఆటపట్టులని అయన అన్నారు.

రాష్ట్ర మహాకళాశాఖమంత్రి శ్రీ తోట రామస్వామి సభను ప్రారంభిస్తూ ప్రభుత్వం సంస్కృతులను ప్రోత్సహించాలని అన్నారు. అనుకరణగాక మానవ పద్ధతులను అనుసరించాలని ఆయన పేర్కొన్నారు. వివాదులలో వాయిద్యాలను ఎక్కువగా ఉపయోగించాలని శ్రీ రామస్వామి సూచించారు.

కాపవసభ్యుడు శ్రీ వింతంపాటి వర ప్రసాదమూర్తిరాజు కూడా ప్రసంగించారు.

రెండ తేదీ సభకు ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షుడు శ్రీ పసల మార్యచంద్రరావు అధ్యక్షత వహించారు. పసల సూర్యి వమోదు చేసుకుని అకాడమీ సహాయంతో అభివృద్ధి చెందవలసిందని శ్రీ మార్యచంద్రరావు ఉద్బోధించారు.

శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు (ఎం. ఎల్. సి) సభను ప్రారంభించారు. సంఘ కార్యకర్తలు, కళాకారులు తమ ఇబ్బందులను తెలుపుకుని, ప్రభుత్వ సహాయ సంపత్తులను కోరారు.

విజయనగరంలో వ్యాయామ సంఘం ఏర్పాటు

విజయనగరం, జూన్ 11 : వర్లీయో సమితి వీరభద్రస్వామి స్మారకార్థం ఇక్కడ ఏర్పాటు చేసిన శ్రీ సమితి వీరభద్రస్వామి స్మారక వ్యాయామ సంఘానికి గత 31వ తేదీన శ్రీ గ. ఈ వీరరామన గుప్త ప్రారంభోత్సవం చేశారు

ఈ సంఘానికి శ్రీ సమితి వెంకట సుబ్బారావు (అధ్యక్షుడు) శ్రీ కొలాకల జగన్నాథం (ఉపాధ్యక్షుడు) శ్రీ కాళ్ల పెద్దబ్బన్నగారలు కార్యదర్శులు. కార్యవర్గ సభ్యులను నియమించేందుకు అధ్యక్షునికి అధికార మిచ్చారు. శ్రీ పబ్బిపోరం వెంకట రమణదాస్యులు వందన సమర్పణ చేశారు

కృష్ణాజిల్లా ప్రజారోగ్యశాఖ ఉద్యోగుల సంఘం

గుడివాడ, జూన్ 10 : ఆంధ్రప్రజారోగ్యశాఖ ఉద్యోగుల సంఘం కృష్ణా జిల్లా శాఖ సర్వ సభ్య సమావేశం 6వ తేదీన ఇక్కడ జరిగింది వేతనాలోగల వ్యత్యాసాలను గురించి చర్చించారు. వాటిని సరిదిద్దవలసిందిగా ప్రజారోగ్యశాఖ డైరెక్టరుకు విజ్ఞప్తి చేశారు. ఈ దినమున కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు

అధ్యక్షుడు శ్రీ కె కృష్ణమూర్తి (విజయవాడ) ఉపాధ్యక్షుడు శ్రీ జి వెంకటేశ్వరరావు (గుడివాడ) కార్యదర్శి శ్రీ పి. పిచ్చన్న (వెంట్రప్రగడ) కోశాధికారి శ్రీ వి. ఎస్. నారాయణరావు (వెంట్రప్రగడ).

ఇటీవల తిరుపతిలో జరిగిన అఖిల భారత తెలుగు రచయితల మహాసభలో కొత్తరాజధాని గోస్తనీ శ్రీ కొనవాడ గోపాలరెడ్డి ప్రారంభించారు చిత్రంలో పంజాబీ రచయిత శ్రీ గురుముఖ్ సింగ్‌జీర్, రాష్ట్ర న్యాయశాఖమంత్రి శ్రీ పి. వి నరసింహారావు వున్నారు.

రాష్ట్ర వార్తలు

నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి

మంత్రి శ్రీ అప్పారావు ఉద్బోధ

మాజేటిపేట, జూన్ 10 : రాష్ట్ర పౌర సంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ఇక్కడకు సమీపంలోని మంగళ్లు, బావలేటు, విరిగూడెంలలో పర్యటించి ఆ గ్రామాలకు మాజేటిపేటతో రవాణా సౌకర్యాలు కలుగజేయ గలమని హామీ ఇచ్చారు. చతుర్థ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి సౌకర్యం కలుగజేస్తామని హామీ ఇచ్చారు

బక్కులవారి గూడెంలో కొత్తగా నిర్మించిన పాటశాలను శ్రీ అప్పారావు సందర్శించారు. నిరక్షరాస్యత భారత దేశానికి పట్టి కరమని, పాఠ్యమైనంత త్వరలో దానిని నిర్మూలించి అభివృద్ధి సాధించాలని ఉద్బోధించారు.

జిల్లా యువజన సంఘం కార్యవర్గం ఎన్నిక

రాజమండ్రి, జూన్ 6— గత నెల 29, 30 తేదీలలో ఇక్కడ జరిగిన జిల్లా యువజన సంఘం మహాసభలలో జిల్లా సంఘానికి తత్కాలికంది కార్య నిర్వాహకులు ఎన్నికైనారు.

శ్రీ జి. బ్రహ్మానందం (అధ్యక్షుడు) శ్రీ ఎ. వి. ఎస్ సుబ్రహ్మణ్యం, శ్రీ రావు రంగనాయకులు (ఉపాధ్యక్షులు) శ్రీ పబ్బారపు చెల్లారావు (ప్రధాన కార్యదర్శి) శ్రీ మండ మల్లికార్జునరెడ్డి (సహాయ కార్యదర్శి) శ్రీ కొయ్యూరు అప్పారావు (కోశాధికారి) సభ్యులు భమిడిపాటి వెంకటకృష్ణయ్య, పంతావల్లి అప్పారావు, కె వి. గోపాలస్వామి, అల్లూరి నరసింహరాజు, కడియాల వెంకన్న, విట్టల శర్మన్నరావు, వాజర్ (జానియర్) కె సత్యనారాయణ, మజ్జి మార్యనారాయణ, కూర పాటి మార్యనారాయణ,ఎం నారాయణమూర్తి, డి మనయ్యగారులు సభ్యులు

పాలకొల్లు పంచదార ఫ్యాక్టరీ ఉద్యోగుల సంఘం ఎన్నిక

పాలకొల్లు, జూన్ 10 : పాలకొల్లు పంచదార ఫ్యాక్టరీ ఎంప్లాయీస్ యూనియన్ సర్వసభ్య సమావేశం ఇటీవల యూనియన్ కార్యాలయములో జరిగింది. 1965—66 సంవత్సరానికి శ్రీ అల్లూరి సుబ్రహ్మణ్యచంద్రబోస్ అధ్యక్షులు గాను శ్రీ భావనారాయణ శ్రీ కొమ్మూరి నారాయణరావుగార్లు ఉపాధ్యక్షులుగాను, శ్రీ మంతెన రామలింగరాజు కార్యదర్శిగాను, శ్రీ జి. కృష్ణమూర్తి, శ్రీ జి. సి. రామమంతరావుగారలు సహాయ కార్యదర్శులుగాను శ్రీ పెన్మెత్స కృష్ణగిరిరావు కోశాధికారిగాను ఎన్నికయ్యారు. పంచదార ఫ్యాక్టరీ పాలకవర్గ మాజీ అధ్యక్షులు శ్రీ ఆచ్చేపల్లి సత్యనారాయణమూర్తి, ఎం. ఎల్. ఎ. విచ్చేసటాన్ని యూనియన్ కార్యాలయంలో ఆవిష్కరించారు.

ఒంగోలు మంచినీటి సరఫరా పథకం

ఈ నెలాఖరులోగా అమలు

ఒంగోలు, జూన్ 11 : ఒంగోలులో శాశ్వత మంచినీటి సరఫరా పథకం అమలుచేసేందుకు ప్రాథమిక ఏర్పాట్లు పూర్తి అయినవి. ఇండ్లకు స్ప్రైవేటు కనెక్షన్‌లు ఇచ్చే పనికూడా ప్రారంభం అయినది. ఈ నెలాఖరులోగా స్ప్రైవేట్ కుళాయిలకు మంచినీరు సరఫరా జరుగుతుందని స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎస్ వి మబ్బారావు చెప్పారు.

రోడ్ల అభివృద్ధి

రోడ్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసేందుకు ఒంగోలు పురపాలక సంఘానికి రాష్ట్రప్రభుత్వం 80 వేల రూపాయలు ఋణం మంజూరు చేసింది ఆంధ్రకేసరి రోడ్డులో మెర్క్యురీ దీపాలు ఏర్పాటుచేసేందుకు మునిసిపాలిటీ నిర్మయించింది మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎస్. వి. మబ్బారావు పట్టణాభివృద్ధికి కొనసాగుతున్న తీసుకుంటున్నారు.

తాలూకా కళాసమితి

ఒంగోలు తాలూకా కళా సమితి అధ్యక్షులుగా శ్రీ తమనిని రామయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ మందుల మబ్బారాయుడు, కార్యదర్శిగా శ్రీ మారెళ్ల మార్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా శ్రీ సుద్దపల్లి వెంకయ్య, కార్యవర్గ సభ్యులుగా మరో 11 మంది ఎన్నికయ్యారు.

జూదగాండ్ర అరెస్టు

పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. ఎస్. వి. కేశరం, అద్దంకి సబ్ ఇన్‌స్పెక్టర్, శ్రీ కె. ఇ. శామ్యూల్ మేదరమెట్లలో దాడి జరిపి 30 మంది జూదగాండ్రను అరెస్టుచేసి వారు స్వాధీనం చేసుకున్నారు.

ఒంగోలు జ్యూడిషియల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ ఎం. వీరయ్యచౌదరి జూదగాండ్రకు ఒక్కొక్కరికి వందరూపాయల వంతున జరిమానా విధించారు.

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె ఎస్ వి కేశరం ఒంగోలులో 10 మంది జూదరులను అరెస్టుచేశారు. మేజిస్ట్రేటు శ్రీ వీరయ్య చౌదరి జూదగాండ్రకు ఒక్కొక్కరికి 20రూపాయలచొప్పున జరిమానా విధించారు. (స్వ వి)

గవరవరం పారశాల వార్షికోత్సవం

కొయ్యలగూడెం, జూన్ 4 : గురవరం ప్రాథమిక పాటశాల ప్రథమ వార్షికోత్సవం ఇటీవల శ్రీ కంతంపెట్టు పెదరామారావు అధ్యక్షతన జరిగింది. శ్రీ గోపిన వెంకన్న పెండా ఎగురవేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ కాంచికి వెంకటరత్నం వివేదిక చదివారు. కుమారి ఎ. గంగారత్నం బాలల సంఘం వివేదిక చదివింది. శ్రీయుతులు శ్రీ పై. వి. రామారావు, బొమ్మా పెద వెంకటేశ్వరరావు, బొమ్మా శేషయ్యశర్మ, ఎం. ఎడ్విన్‌గారలు ప్రసంగించారు. శ్రీ తల్లా ప్రగడ సత్యనారాయణ అవసరములు వివరించారు.

ఆటల పోటీలలో గెలుపొందిన వారికి శ్రీ రాజారామరాజా వెంకటపతిరాజా బహుమతి ప్రదానం చేశారు.

నర్సరావుపేటను కొత్త జిల్లా కేంద్రం చేయాలి

తర్లుపాడు సమితి తీర్మానం

తర్లుపాడు, జూన్ 10 : నెల్లూరు, గుంటూరు, కర్నూలు, జిల్లాలలోని మెట్ట తాలూకాలను చేర్చి, నిర్బంధకరువు కొత్త జిల్లాకు నర్సరావుపేటను కేంద్రం చేయాలని కోరుతూ తర్లుపాడు పంచాయతీ సమితి తీర్మానించింది గత 29 వ తేదీన దొనకొండలో జరిగిన సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ రావిపాటి మహీధర అధ్యక్షత వహించారు.

1964—65 సంవత్సరం సవరించిన బడ్జెట్ అంచనాను, 1965—66 సంవత్సర బడ్జెట్‌ను ఆమోదించారు. నిన్న నీటి వనరులు, పశుకాలకు లక్ష రూపాయలు, రోడ్లకు 80 వేల రూపాయలు కేటాయించారు.

ఆయిదు ఆయుర్వేద ఆసుపత్రులు, ఒక బాల్వాడి కేంద్రం స్థాపించుటకు ఆమోదించారు. పాంథిక భద్రత పథకానికి 6 గురు పశువులను ఎన్నుకొని, ఆ పథకానికి అయ్యే ఖర్చులో సమితి కూడా భరించుటకు అంగీకరించారు.

ఆంధ్ర సర్కిల్ టెలిగ్రాఫ్ సిబ్బంది మహాసభ ప్రారంభం

(స్వకీయ విలేఖరి)

బందరు, జూన్ 10 : అఖిలభారత పోస్టల్ గ్రామ్ ఇంజనీరింగ్ ఎంప్లాయీస్ యూనియన్ బ్రాంచ్ మూడవ తరగతి టెలిస్టాఫ్ సిబ్బంది 10వ ఆంధ్ర సర్కిల్ మహాసభలు నేటి ఉదయం ఇక్కడి హిందూ కళాశాల ఆవరణలో ఏర్పాటైన దాదా ఘనీనగర్‌లో ప్రారంభింపబడ్డాయి.

మహాదేవయ్య, జాంపాధమజాక్షీ, కొప్రి బార్టన్‌పేర్లతో ద్వారాలుకూడా ఏర్పాటు చేశారు. ఈ మహాసభలకు నేటినుండి 13 వరకు జరుగుతాయి. ఇందుకు ప్రత్యేక పబ్లిసిటీ, టెలిఫోను సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

నేటి ఉదయం ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ ఎస్ ఆర్. వై. అంకినీడు ప్రసాద్ జాతీయపతాకం, యూనియన్ పతాకం శ్రీ జి. బి. వి మబ్బారాయశాస్త్రి ఆవిష్కరించటంతో మహాసభలు ప్రారంభింపబడినాయి.

హైదరాబాద్ నగరం మినహా ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాలనుండి 200 మంది ప్రతినిధులు హాజరైనారు.

మధ్యాహ్నం రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు శ్రీ శ్రీపాద లక్ష్మీనరసింహం అధ్యక్షతన పదకు విజ్ఞాయక సభ ప్రారంభింపబడినది.

గుంటూరు జిల్లా ఎస్.ఎస్.పి. కార్యకర్తల సమావేశం

తెనాలి, జూన్ 10 : గుంటూరు జిల్లా సంయుక్త సోషలిస్టుపార్టీ కార్యకర్తల సమావేశం గత 28వ తేదీన ఇక్కడ శ్రీ అంజాతయ్య అధ్యక్షతన జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ సంయుక్త సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. కె ఆర్. శర్మ (ఎం. ఎల్. ఎ.) సహాయ కార్యదర్శి శ్రీ తుమ్మల చౌదరి శ్రీ పల్లపోలు పాంబయ్యగారలు హాజరయ్యారు.

తెనాలిలో పార్టీ శాఖ ఏర్పాటుచేసేందుకు శ్రీయుతులు అంజా తాతయ్య, నల్లాలరావు, తూములూరి మబ్రహ్మణ్యం గారలను కన్వీనర్లుగా నియమించారు.

జిల్లా సంఘానికి శ్రీ పంబూరు మబ్బారావు ప్రధానకార్యదర్శిగాను, శ్రీ పల్లపోలుపాంబయ్య, శ్రీ బట్టి వెంకటేశ్వరరావుగారలు సహాయ కార్యదర్శులుగాను ఎన్నుకున్నారు. 9 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

అనంతరము తెనాలి పట్టణ సంయుక్త సోషలిస్టుపార్టీ ఆధ్వర్యాన బహిరంగ సభ జరిగింది. శ్రీ వేల్పూరి నాగభూషణం అధ్యక్షత వహించారు. శ్రీయుతులు టి. కె. ఆర్. శర్మ, శ్రీ తుమ్మల చౌదరి, పల్లపోలు పాంబయ్యగారలు ప్రసంగించారు.

సివిల్ ఇంజనీరింగ్ కళాశాలకు పరిషత్తు విరాళం

బందరు, జూన్ 8 : స్థానిక సివిల్ యింజనీరింగ్ కళాశాలకు రు 10 వేలు విరాళంగా యిచ్చేందుకు నిర్ణయిస్తూ కృష్ణా జిల్లాపరిషత్ తీర్మానించింది. ఇటీవల జరిగిన స్థాయీ సంఘ సమావేశం పై తీర్మానం చేసినట్లు తెలిసినది. (స్వ వి.)

ఇటీవల న్యూఢిల్లీ దక్షిణ భారత పర్యటన సమాప్తమైన పద్మశ్రీ వి. నాగయ్యను సన్మానించిన సందర్భంలో శ్రీ నాగయ్యకు కేంద్ర కార్మిక మంత్రి సంజీవయ్య సమాప్తి తరువాత కాశ్మీరు శాలువ బహూకరించారు.

ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాద్, జూన్ 11 : ప్రభుత్వ సహాయక కార్యదర్శి శ్రీ వై. రామస్వామి ఈనెల 7 వ తేదీనుంచి 15 రోజులపాటు శలవు మంజూరు చేశారు.

పబ్లిక్‌వర్క్సుశాఖలో ప్రభుత్వ సహాయక కార్యదర్శిగావున్న శ్రీ జి. వెంకటరమణనాయుడును, శ్రీ హాజీఖాన్‌స్థానే పరిశ్రమల శాఖలో ప్రభుత్వ సహాయక కార్యదర్శిగా నియమించారు.

పరిశ్రమలశాఖలో ప్రభుత్వ కార్యదర్శిగా వున్న శ్రీ హాజీఖాన్‌ను శ్రీ ముహమ్మద్ అహమ్మద్‌స్థానే పంచాయతీరాజశాఖకు బదిలీ చేశారు

శ్రీ ముహమ్మద్ అహమ్మద్‌ను శ్రీ జి వెంకటరమణనాయుడుస్థానే పబ్లిక్‌వర్క్సు శాఖలో కార్యదర్శిగా బదిలీ చేశారు.

పంచాయతీరాజశాఖ కార్యదర్శి శ్రీ ఎమ్. వి. ఎస్. చౌదరి పరిపాలనశాఖకు బదిలీ అయ్యారు.

ఇంతవరకు ఈ శాఖలో కార్యదర్శిగావున్న శ్రీ ఎస్. వెంకటేశ్ పంచాయతీరాజశాఖకు శ్రీ ఎమ్. వి. ఎస్. చౌదరిస్థానే బదిలీ అయ్యారు.

కర్నూలుజిల్లాలో రెండవ తరగతి మేజిస్ట్రేటుగా శ్రీ జి. నారాయణ నియమితులైనారు.

పశ్చిమ గోదావరిజిల్లాలో రెండవతరగతి మేజిస్ట్రేటుగా శ్రీ టి. ఆర్. ప్రసాద్, బి. ఎ. ఎల్. నియమితులైనారు.

శ్రీ ఎస్ అశోక్‌కుమార్‌స్థానే పెద్దాపురంలో ఆర్. డి. వోగా తాత్కాలిక ప్రమోషన్‌పై తహసీల్దారుగావున్న శ్రీ కె. సత్యనారాయణను బదిలీ చేశారు.

హైదరాబాద్, కృష్ణా జిల్లాకలెక్టరుకు సర్వేలన్ అసిస్టెంటుగావున్న శ్రీ అల్ల సీవ్యయ్యను క్రిష్ణాజిల్లా కలెక్టరుకు సర్వేలన్ అసిస్టెంటుగా బదిలీ చేశారు.

ఇంతవరకు క్రిష్ణాజిల్లా కలెక్టరుకు సర్వేలన్ అసిస్టెంటుగా వుంటున్న శ్రీ ముస్తాఫాఅలీ అక్బర్‌ను శ్రీ పి. హెచ్ వెంకట్రామయ్యస్థానే కరీంనగర్ జిల్లాకలెక్టరుకు సర్వేలన్ అసిస్టెంటుగా బదిలీ చేశారు.

నెల్లూరుజిల్లా, కావలి ఆర్. డి. వోగా వుంటున్న శ్రీ ఎస్. తాతారెడ్డి 14—6—65 వ ఉద్యోగంనుంచి రిటైరు అవుతున్నారు ఆస్థానంలో అంధ్రలోవున్న శ్రీ ఎమ్. జి. శ్రీనివాసమూర్తి (ఆర్. డి ఒ, శ్రీకాకుళం)ని నియమించారు.

శ్రీ పి. రామనారాయణస్థానే జిల్లా పంచాయతీ అధికారిగా, శ్రీకాకుళం జిల్లా పంచాయతీ అధికారి శ్రీ పెబాస్టియన్ రాజను నియమించారు.

ఛార్జీలకుసంబంధించి జూన్ 31—3—67 వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విద్యుచ్ఛక్తి వ్యవహారాలలో సలహాదారుగా పనిచేయుదానికి కేంద్ర నీరు, విద్యుచ్ఛక్తి ఉపాధ్యక్షుడుగావున్న శ్రీ కె. పి. ఎస్. నాయర్‌ను నియమించారు.

దాదాపు మూడువారాలాపాటు పశ్చిమ జర్మనీ తదితర దేశాలలో పర్యటించడానికి వెళ్ళవున్న చీఫ్ ఇంజనీరు శ్రీ పి. టి. మల్లారెడ్డి (మేజర్ ఇరిగేషన్) నిర్వహిస్తున్న పదవిని, మైనర్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరుగా పనిచేస్తున్న శ్రీ బి) ఎస్. రెడ్డి అదనంగా నిర్వహిస్తారు.

గుంటూరుజిల్లా కో—ఆపరేటివ్ ఆడిట్ అధికారిగా వుంటున్న శ్రీ ఎస్. నారాయణస్వామినాయుడును విజయవాడ రీజనల్ జాయింట్ రిజిస్ట్రి డిప్యూటీ రిజిస్ట్రారుగా నియమించారు. ఇదే ఆఫీసులో డిప్యూటీ రిజిస్ట్రారుగా (పరువులు) వున్న శ్రీ కె. నాగభూషణం అదనపు బాధ్యతలను నిర్వహిస్తారు.

మహబూబ్‌నగర్‌లో (ఎరువులు) డిప్యూటీ రిజిస్ట్రారుగా వుంటున్న శ్రీ పి. డి. మసిలమణి శ్రీ పి హెచ్. గులామ్ హుస్సేన్‌స్థానే మహబూబ్‌నగర్ (ఉత్తరం) డిప్యూటీ రిజిస్ట్రారుగా నియమించారు.

శ్రీ మసిలమణి నిర్వహించిన పదవిని శ్రీ కె. హెచ్. గులామ్ హుస్సేన్ నిర్వహిస్తారు.

హైదరాబాద్‌లో వేరుమగ్గాల డైరెక్టరు కార్యాలయంలో డిప్యూటీ రిజిస్ట్రారుగా (స్టాటిస్టిక్స్) వుంటున్న శ్రీ వి. వి. నరసింగరావును తాత్కాలికంగా హైదరాబాద్‌లోని సహకార సంఘాల రిజిస్ట్రారువారి కార్యాలయంలో డిప్యూటీ రిజిస్ట్రారుగా బదిలీ చేశారు.

అదిలాబాద్ డిప్యూటీ రిజిస్ట్రారుగా వుంటున్న శ్రీ జి వీరరామయ్య వంద్యాల (కె. సి. కెనాల్), (ఎల్. ఎమ్. బి.) డిప్యూటీ రిజిస్ట్రారుగా బదిలీ అయ్యారు. శ్రీ రామయ్యస్థానే శ్రీ ఎస్. వారాయణ నియమితులైనారు.

వంద్యాలలో డిప్యూటీ రిజిస్ట్రారుగా వుంటున్న శ్రీ డి. దక్షిణామూర్తి కూడా వీరరామయ్య నిర్వహించే పదవి బాధ్యతలను అదనంగా నిర్వహిస్తారు.

హైదరాబాద్, జూన్ 9 : హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ అసిస్టెంటు కమిషనరుగావున్న డాక్టర్ డి. ఎ. మోహన్‌రావును హైదరాబాదు ప్రాంతం నేషనల్ సేవింగ్స్ పథకానికి యూనిట్ అధికారిగా నియమించారు. డాక్టర్ పి గోపాల్‌కు తలపు మంజూరైనందువల్ల ఈ నియామకం జరిగింది.

ఫారెస్టుల అసిస్టెంటు కన్సర్వేటరు శ్రీ ఎస్. నాగరత్నానికి 4—5—'65 నుంచి 40 రోజులపాటు తలపు పొడిగించబడింది.

వరంగల్లు (తూర్పు) సర్కిల్‌లో క్షణ పొందుతున్న శ్రీ ఎమ్. నిమ్మమూర్తిని వరంగల్లు (పడమట) సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారుగా నియమించారు.

మహబూబ్‌నగర్ (ఉత్తరం) సర్కిల్‌లో క్షణ పొందుతున్న శ్రీ బి. జి. డి. ప్రభాకర రావును వంగారెడ్డి సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారుగా శ్రీ యు. పిడంస్థానే నియమించారు.

వల్గొండ (దక్షిణం) సర్కిల్‌లో క్షణ పొందుతున్న శ్రీ టి ఎస్. కృష్ణమూర్తిని వల్గొండ (ఉత్తరం) సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారుగా శ్రీ ఎమ్. కె. రామారావుస్థానే నియమించారు. శ్రీ రామారావుకి అక్కడి నుంచి బదిలీ అయింది.

గుడివాడ సర్కిల్‌లో క్షణ పొందుతున్న శ్రీ ఎ. ఆంజనేయులును శ్రీ వేణుగోపాకృష్ణస్థానే పార్వతీపురం డిప్యూటీ రిజిస్ట్రారుగా బదిలీ చేశారు.

కడప సర్కిల్‌లో క్షణ పొందుతున్న శ్రీ మొహమ్మద్ జేగీను మెడక్ డిప్యూటీ రిజిస్ట్రారుగా బదిలీ చేశారు. అక్కడ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీ యు. పిడంకు బదిలీ అయింది.

వరవరావుపేట సర్కిల్‌లో క్షణ పొందుతున్న శ్రీ డి. ఎస్ ఆర్. మూర్తిని శ్రీ కె. జి. మణారరావుస్థానే అమలాపురం సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారుగా నియమితులైనారు.

వల్గొండ (ఉత్తరం) సర్కిల్‌లో క్షణ పొందుతున్న శ్రీ ఎమ్. పాపారావు శ్రీ పాలి బడ్డీన్ అహమ్మద్‌స్థానే హైదరాబాద్‌జిల్లా సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారుగా నియమితులైనారు.

విజయవాడ (తూర

నాగార్జునసాగర్‌ను కేంద్రం చేపట్టాలి

కృష్ణాజలాలను మళ్ళించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ శ్రీ ఎ. సి. పునరుద్ఘాటన

వాగార్జునసాగర్, జూన్ 12,

"నాగార్జునసాగర్ ప్రాజెక్టును జాతీయపథకంగా కేంద్రం తీసుకొని, ఈ ప్రాజెక్టుకు అవసరమయిన ధనాన్ని సమకూర్చాల"ని రాష్ట్ర పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ ఎ సి సుబ్బారెడ్డి సోరంగం ద్వారా కృష్ణాజలాలను మళ్ళించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ పునరుద్ఘాటించారు.

మంత్రి శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి తమ ప్రసంగంలో ఇలా చెప్పారు :

"నిజార్థంలో ఈ సొరంగం పని మనం పూర్తి చేసుకొని కృష్ణా నీటిని దీనిద్వారా మళ్ళించు చేసుకోగలుగుతున్నందున వచ్చే ఏడాది అయిదులక్షల డెబ్బైవేల ఎకరాలకు నీటిని అందచేసేటట్లు పని చేసుకోగలమనే నంతోషం వాకు కలిగింది. ఈ సొరంగం పని ఆలస్యమైనే దాని నిర్మాణం ఒక ఏడాది మొక్కు పోయి దేమోనని అనుకొంటూ వచ్చాము. దాని కట్టేప్పుడు పెట్టిన అలుగులను అనుకొన్న వ్యవధిలో మార్చివేయ గలమా అని కూడా అనుమానం ఉండేది కాని ఆ అనుమానానికి తావు లేదని తేలి పోయింది దాని కట్టేప్పుడు కాపర్‌డాం కొంత దెబ్బతింది అ ప్రభుత్వానికి ఇంచుమించు మూడు లక్షల రూపాయలు నష్టం ఉండవచ్చు. అన్నప్పటికి కూడా ఇంజనీర్లు చెప్పినమాట వెంటనే మేం నమ్మటములేదు ఇప్పుడు మన ఇంజనీర్లు పై నమ్మకం కలిగింది చెప్పిన ప్రకారం చేస్తున్నారు. అనుకొన్నప్రకారం పని పూర్తయింది"

"దేశానికి అర్పించే ఏ ప్రాజెక్టు కాని ధనాభావంవల్ల ఆలస్యం కారాదు. ఎన్నో వందల కోట్లరూపాయల ఆహార ధాన్యాలు విదేశాల నుంచి మనం దిగుమతి చేసుకుంటున్నాము. అంటంవల్ల ఈ ప్రాజెక్టును కేంద్రం తీసుకొని ద్రవ్యాభావం లేకుండా త్వరగా పూర్తి చేస్తే, అది ఆంధ్ర రాష్ట్రానికే గాక యావత్‌భారత దేశానికి లాభిస్తుంది. ద్రవ్యం తగినంత సరఫరా చేస్తే వచ్చేళ్లలో పూర్తి అయ్యే ప్రాజెక్టు అయిదేళ్లలోనే పూర్తి అవుతుంది. తగిన డబ్బు కేంద్రం ఇచ్చిఉంటే ఇప్పటికే మొదటి దశ పూర్తి అయివుండేది. మనకు కావలసిన వంటనే కాక బయటకు ఇప్పుడేదైనాది లక్షల టన్నుల ఆహారధాన్యాలను మనం సరఫరా చేస్తున్నాం. ఈ ప్రాజెక్టు త్వరగా పూర్తి కావడం దేశానికి లాభం"

"మనకు గూడా కొంత లాభం ఉంటుం దనుకోండి. ఇది త్వరగా పూర్తి చేసే ఉద్దేశ్యం తోటే ఒక ఉన్నతాధికార సంస్థాన్ని ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు జరుగుతున్న పని సమీక్ష చేస్తున్నాము. అందులో ఒక్కొక్కసారి ఇంజనీర్ల ఎడ మేమ కతినంగా ఉంటే వాటు క్షమించాలి. పని త్వరగా పూర్తి చేసుకోవాలనే నా ఉద్దేశం. పని త్వరగా పూర్తి చేసేందుకు కార్మికులను ఇంజనీర్లను, సిబ్బందిని ప్రభుత్వ పక్షాన, ప్రజలపక్షాన అభినందిస్తున్నాను."

"అలుగులు మూకాశ సొరంగంలోనికి నీళ్లు వెళ్ళటానికి డాం ఎగువన కొంత నీరు చేరాలి. ఈ సంగతి తెలుసుకొని వారిలాలవంటి వారు విమర్శ చేస్తే బాగుండేది. పరిస్థితి తెలియకుండా ఆందోళనపడే రైతులను ఇంకా కంగారు పెడితే నిజాన్ని మభ్యపెట్టినట్లు అవుతుంది చేసిన పని చూసి పంతొంభైఐదు మెచ్చుకుంటే పని చేసే వారికి ఉత్సాహంగా ఉంటుంది."

"వచ్చే ఏడాది అయిదు లక్షల డెబ్బైవేల ఎకరాలకు మనం నీరు అందజేస్తామని వాగ్దానం చేశాం. ఆ వాగ్దానాన్ని తీర్చుకోవాలి. ఇంజనీర్లుగూడా మానవులే కనుక కొన్ని తప్పులు చేయవచ్చు. అయితే చేసిన తప్పులు మళ్ళీ చేయకుండా చూసుకోవాలి. అందుచేత ఒక సారి మనం చేసినమలను పునర్విమర్శ చేసుకొని, చేసిన తప్పులు చేయకుండా చూసుకోవాలని పెద్దలు శ్రీ పంజీవరెడ్డిగారుచెప్పి ఉన్నారు. మన ఇంజనీర్లు కష్టపడి పని చేశారు. నిర్మాణంలో కొన్ని స్థంభాలు కొట్టుకొని పోయాయి. అంత పెద్ద పనిలో ఇటువంటి పొరపాటు జరగడం సహజమే. అయితే ఇంజనీర్ల పై నమ్మకం కలిగింది చెప్పిన ప్రకారం చేస్తున్నారు. అనుకొన్నప్రకారం పని పూర్తయింది"

"కోటీశ్వరులకి, పేదవారికి మధ్య ఉండే తారతమ్యాన్ని తగ్గించడమే మన ధ్యేయం. కంట్రాక్టర్లు నిర్మించిన ప్రకారం పని కరాలు ఉపయోగించడం లేదని, ఇంజనీర్లు వారికి తోడు దొంగలుగా ఉన్నారని మన దేశంలో ఒక అభిప్రాయం ఉన్నది. (నవ్వు) వారు బాగానే పని చేస్తున్నారని నా నమ్మకం అట్టి అభిప్రాయాన్ని ప్రజల్లో పోగొట్టాలి యువకులైన ఇంజనీర్లు నమ్మన్నారు. పాతకాలపు పరిపాలన అలవాటుగలవారు పైన కొంతమంది అధికారులు ఉండొచ్చుగాని, ఈ తరంవారు దేశభక్తి పరపూరితులై పని చేస్తున్నారు. కంట్రాక్టర్లు కూడా ఇంటి దబ్బు తెచ్చి పెట్టి పని చేయాలని కాదు పరిహేతుకమైన లాభం తీసుకోవచ్చు. పనిలో కుంభకోణం చేయరాదు."

"ఆంధ్రులు అరుంధతీరూరులు అనే మనం రాష్ట్రం వచ్చాక బాగా అభివృద్ధి చేసుకుంటున్నాము. మద్రాసువన్నా కూడా మన రాష్ట్రంలో పొందాగా, ఒద్దికగా, కలతలు లేకుండా మనలు నిర్వహించుకొంటున్నారని చెప్పడానికి గర్విస్తున్నాను. (హర్షధ్వానాలు) మీరంతా వ్యాయంగా ఉత్సాహంగా పని చేసి దేశానికి ఉపయోగపడే ఈ ప్రాజెక్టు పని త్వరగా పూర్తి చేయాలి (దీర్ఘ హర్షధ్వానాలు)

మానవరం టెండింగ్ ఇంజనీరు శ్రీ పి. వి. రావు అభినందనలు తెలిపారు పని పూర్తి అయ్యాక మంత్రి శ్రీ సుబ్బారెడ్డి డాం క్రిందను ఉన్న సొరంగంవద్దకు వెళ్ళి చూశారు. సొరంగం పొడవు 2950 అడుగులు. వ్యాసం 27 అడుగులు. 5 వేల క్యూసెక్కుల నీళ్ళు అందుండి డాం ఎగువన ఉన్న సొరంగంలోంచి డాం దిగువ వరికి ప్రవహిస్తున్నాయి. సొరంగం లోంచి 20 వేల క్యూసెక్కుల బలకు నీరు ప్రవహిస్తాంది. దీనికి ఖర్చు 58 లక్షల రూపాయలు అయింది. ఇది సముద్ర మట్టానికి 300 అడుగుల ఎత్తు ఉంది. 400 అడుగుల ఎత్తు మరో సొరంగం నిర్మించారు. దాని పొడవు 265 అడుగులు. వచ్చేవిడు దీన్ని మూసి దాన్ని ఉపయోగిస్తారు. సొరంగం ప్రారంభోత్సవ సమయానికి వాగార్జునసాగర్‌లోనుంచి వర్షం పడింది.

డాం దిగువన ప్రత్యేకంగా నిర్మాణమైన వంతెనలో అనేక వేలమంది కార్మికులు, ప్రజలు, ఉద్యోగులు పాజరైనారు రాత్రి మంత్రి గౌరవార్థం విజయవిహార్‌లో విందు జరిగింది

కేంద్ర మంత్రి డాక్టర్ కె ఎల్. రావు నిన్న ఉదయం వాగార్జునసాగర్‌లో నిర్మాణమైన సొరంగాన్ని చూసి 3 గంటలకు హైదరాబాదు కాల్లో వెళ్ళి పోయారు. సొరంగం నిర్మాణ కృషిని కేంద్ర మంత్రి హర్షించి ప్రశంసించారు.



భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ ఇటీవల టర్కీ అధ్యక్షుడు శ్రీ సి గుర్సెల్‌ను అంకారా ప్రాసాదంలో కలుసుకున్నప్పటి ఫొటో

మావోకు పుట్టుకురుపు

బెర్లిన్, జూన్ 12 . చైనీస్ కమూనిస్టు పార్టీ అధినేత మావోసెటుంగ్ పుట్టుకురుపు వ్యాధిగ్రస్తుడై మృత్యువు ఒడిలో ఉన్నట్టుగా తూర్పు బెర్లిన్‌లో పదేపదే వదంతులు వినవస్తున్నవి

పూహాన్‌లోని తన నివాస గృహంలో మావో ప్రమాద స్థితిలో ఉన్నారనీ, ఆయన తదనంతరం చైనా పాలక యంత్రాంగం స్వరూపం గురించి తర్జన భర్జనలు జరుగుతున్నాయనీ కూడా తెలుస్తున్నది.

ఇటీవలే పెకింగ్ నుంచి తిరిగి వచ్చిన తూర్పు బెర్లిన్ కమ్యూనిస్టు ప్రముఖ డాక్టరు మావో ఆరోగ్యం గురించిన పూహాగానాలు ప్రబలంగా ఉన్నట్టు తమకు వచ్చిన హితులైన పత్రికల వారికి చెప్పారు. అయితే పెకింగ్‌లోని అధికార వర్గాల వారు ఈ విషయంలో పూర్తిగా మౌనం వహించారు.

ఏప్రిల్ నుంచి బహిరంగంగా మావో ఎక్కడా కనిపించలేదనీ చైనీస్ పత్రికలలో ఎక్కడా ఆయన ప్రస్తావన లేదనీ, తూర్పు బెర్లిన్ వర్గాల వారన్నారు పెకింగ్‌లో పదిరోజుల క్రితం తాము ఏర్పాటు చేసిన కార్మిక పరికరాల ప్రదర్శనాన్ని సందర్శిస్తూ పని గత సంవత్సరమే వాగ్దానం చేసిన మావో ఇంత వరకు రాకపోవడంతో తూర్పు జర్మనీలో ఆయన ఆరోగ్యం గురించిన వదంతులు మరీ ప్రబలినవి.

చైనా ప్రస్తుతం హెచ్ ఎస్ కై, లీ షేల్‌బి, లిన్‌పియావోలతో కూడిన కమిటీ వాయకత్వం క్రింద ఉన్నట్టు తూర్పు జర్మనీ కమ్యూనిస్టు వర్గాల వారు అభిప్రాయ పడుతున్నారు

మార్షల్ లిన్‌పియావో రక్షణ మంత్రే కాక, అత్యధిక అధికారయుతమైన సైనిక వ్యవహారాల సంఘానికి అధ్యక్షుడు.

మావో తదనంతరం మమిష్టి నాయకత్వంలో కూడిన ప్రభుత్వ వ్యవస్థ నేర్పరచాలని చైనా అగ్రనాయకులలో కొందరు కాంక్షిస్తున్నారనీ, అయితే లిన్‌పియావో వ్యక్తిగతంగా తన ప్రాబల్యం పెంచుకోవాలే ఆశ ఉన్నదనీ, అగ్ర నాయకుల మధ్య ఏకాభిప్రాయం కుదరని పక్షంలో మార్షల్ లిన్‌పియావోతో చైనాలో సైనిక పాలన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే అశ్చర్య పడవలసిన లేదనీ కూడా ఇక్కడి వర్గాల వారు అభిప్రాయపడుతున్నారు. (వాసన్)

ఉంటలో అబ్దుల్లాను కలసినవ్యక్తి అరెస్టు

మద్రాసు, జూన్ 12 షేక్ అబ్దుల్లాతో సంభాషణలు జరిపిన అనంతరం అనుమానం పై అబ్దుల్ అజీ మాలిక్ అనే వ్యక్తిని ఉదకమండలం పోలీసులు నిన్న అరెస్టు చేశారు.

షేక్ అబ్దుల్లా ఉదకమండలంలోని మనిటలో ప్రార్థన జరిపి తిరిగివస్తుండగా మాలిక్ ఆయన తో కాశ్మీరీ భాషలో మాట్లాడినట్లు ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

షేక్ అబ్దుల్లా కూడ కాశ్మీరీ భాషలోనే ఆయనకు సమాధానం ఇచ్చారనీ ఆ భాష అర్థంకాని పోలీసు అధికారి మాలిక్‌ను అరెస్టు చేశాడనీ తెలుస్తున్నది

ఈ మాలిక్ కాశ్మీర్‌లో పోస్టుమాస్టర్ జనరల్ ఇంట్లో 'బేరర్' గా ఉంటున్నట్లు పోలీసులు చెప్పారు.

మాలిక్‌ను ఉదకమండలం సబ్‌మేజిస్ట్రేటు ముందు హాజరు పరచగా ఒక రోజు కస్టడీలో వుంచవలసిందిగా ఆయన ఉత్తర్వు చేశారు.

ఈ అరెస్టు అనే వ్యక్తికి రాజకీయాలతో సంబంధం ఉన్నదీ లేదని తెలుసుకొనడానికి కాశ్మీర్ పోలీసులతో సంప్రతింపులు జరుగుతున్నాయి.

—o—

భారత్-హంగరీ సాంస్కృతిక ఒప్పందం

న్యూఢిల్లీ, జూన్ 12: హంగరీ భారత్ మధ్య 1965—67 సంవత్సరాలకు ఉద్దేశించిన కొత్త సాంస్కృతిక ఒప్పందంపై సంతకాలు జరిగినవి.

ఈ వారారంభంలో బుడాపెస్ట్‌లో సంతకాలు జరిగిన ఈ పథకాన్ని అనుసరించి ఉభయదేశాల శాస్త్రవేత్తలూ రెండు దేశాలలో పర్యటించటం రేడియో, టెలివిజన్, సినిమా చిత్ర పరిశ్రమలో సన్నిహిత సహకారం పెంపొందించుకోవడం జరుగుతుంది.

ఈ పథకం కింద హంగరీ క్రీడా శిక్షకులు భారత్‌లో పర్యటించి ఇక్కడ క్రీడాకారులకు తమ అనుభవాలు చెబుతారు.

కళలు, శిల్పశాస్త్రంపై గ్రంథాల ప్రచురణ, ఉభయదేశాలలోని ఉన్నత శాస్త్రీయ విద్యా సంస్థలమధ్య ప్రత్యక్ష సంబంధాలు పెంపొందించడం కూడా జరుగుతుంది.

కోలారు బంగారు గనులు

శ్రీ సంజీవయ్యచే సందర్శన

కోలార్ గోల్డ్ ఫీల్డ్స్, జూన్ 12 . కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి సంజీవయ్య నిన్న వివిధ బంగారు గనులను సందర్శించారు బంగారు గనుల సంస్థకు చెందిన వివిధ విద్యా వైద్య సంస్థలు నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను కూడా శ్రీ సంజీవయ్య తనిఖీ చేశారు. కోలారు బంగారు గనుల సంస్థ మేనేజింగు డైరెక్టరు శ్రీ ఎం హెచ్ పిర్జాసారథి శ్రీ సంజీవయ్య వెంట ఉన్నారు

శ్రీ సంజీవయ్య దీవంగల తిరస్తాణము ధరించి ఛాంపియన్ రఫ్ గనిలోకి దిగి, భూగర్భంలో జరుగుతున్న త్రవ్వకాలను తనిఖీ చేశారు బంగారుతీసే బంగారు రాతి గుట్టను ఆయన చూసారు.

ప్రభుత్వం ఒప్పందాలకు పార్లమెంటు ఆమోదం

శ్రీ వాజ్‌పేయీ సూచన

వారణాసి, జూన్ 12 : భారత ప్రభుత్వం చేస్తున్న అంతర్జాతీయ ఒప్పందాలన్నింటిని పార్లమెంటు ముందు ఉంచాలని, వాటిని పార్లమెంటులో ఆమోదించేలాగా పార్లమెంటులోని జనసంఘం నాయకుడు శ్రీ అటల్ బిహారీవాజ్‌పేయీ నిన్న కోరారు.

తన యోక్కోర్కెను ఆమోదించడానికి వీలుగా రాజ్యాంగ సవరణకు తాను వచ్చే పార్లమెంటు సమావేశంలో ఒక్క బిల్లును ప్రవేశపెట్టనున్నట్టు ఆయన పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ చెప్పారు.

అహమ్మదాబాద్, జూన్ 12 : మూడు వందల చదరపు గజాలకు మించిన స్థలములో, గుజరాత్‌లో కట్టబడే నివాస గృహాలకు సిమెంటు లభ్యం కాదని, ఒక ప్రభుత్వ పత్రికా ప్రకటన తెలుపుతున్నది.

మత సామరస్య సాధనకు సందా తీవ్రకృషి

న్యూఢిల్లీ, జూన్ 11. పరిహద్దులో పాకిస్తాన్ పెద్ద ఎత్తున దాడి జరిపే పక్షంలో దేశంలో మతసామరస్యం కొనసాగించేందుకు తీసుకొనవలసిన చర్యల గురించి దేశవ్యవహారాల మంత్రి శ్రీ సందా వివిధ రాజకీయపక్షాల నాయకులతో సంప్రతించబోతున్నారు.

పాకిస్తాన్ దురాక్రమణ జరిపితే ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలన్నిటిని తీసుకొనాలని యిటీవల హోం మంత్రుల సమావేశంలో చేసిన నిర్ణయానికి అనుగుణంగా శ్రీ సందా యీ చర్య తీసుకొంటున్నారు.

నేడు ఆయన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ నాయకుడు శ్రీ గోల్వాల్కర్‌తో మర్యాదపూర్వకంగా సంభాషణలు జరిపారు. ఇతర పక్షాల నాయకులతో కూడ ఆయన త్వరలో చర్చలు కొనసాగిస్తారు.

పారిశ్రామిక రంగంలో ప్రశాంతతను కొనసాగించే నిమిత్తం శ్రీ సందా ట్రేడ్ యూనియన్ నాయకుల తోనూ, యజమానులతోనూ చర్చలు కొనసాగించగలరు. ఇటీవల బొంబాయిలో మిల్లు కార్మికులు జరిపిన సమ్మె పట్ల ఆయన ఆందోళన వ్యక్తపరిచారు. పారిశ్రామిక రంగంలో శాంతిని నెలకొల్పటానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్ర కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్యకు మనవి చేశారు.

శ్రీ గోల్వాల్కర్‌తో జరిపిన సంభాషణలలో సుత సామరస్యానికి ప్రభుత్వం సకల చర్యలు గైకొనాలని శ్రీ సందా స్పష్టం చేశారుట. మతసామరస్యాన్ని భగ్నం చేసే ఏ రాజకీయ పక్షాన్నీ ప్రభుత్వం సహించబోదని శ్రీ సందా స్పష్టం చేయగా, ప్రభుత్వాన్ని యీ విషయంలో తాము పూర్తిగా సమర్థించగలనని శ్రీ గోల్వాల్కర్ అన్నారట

కొన్ని పరిహద్దు ప్రాంతాలలో శ్రీ సందా పర్యటించగలరని తెలుస్తున్నది. ప్రధాని ప్రమత్తం విదేశ పర్యటనలో ఉన్నందున శ్రీ సందా తమ పర్యటనను క్లుప్తంగా కొనసాగించగలరు. ఇంతవరకు ఆయన పర్యటన తేదీలు నిర్ణయించబడలేదు.

—o—

శ్రీ చాగ్లా పట్ల అవిశ్వాసం

అలీఘర్ యూనివర్శిటీ పూర్వ విద్యార్థుల తీర్మానం

పాట్నా, జూన్ 12 : కేంద్ర విద్యా మంత్రి శ్రీ చాగ్లా పట్ల తమ అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ, అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి సంఘం నిన్న ఒక తీర్మానం చేసింది.

శ్రీ చాగ్లా కేంద్ర మంత్రివర్గంలోని ముస్లిం సభ్యుడైనా, ముసల్మానుల విశ్వాసాన్ని పోగొట్టుకున్నారని, ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

ముస్లింల సాంస్కృతిక, మత విషయక హక్కుల పట్ల, వారికి రాజ్యాంగ బద్ధంగా కలిగిన హామీలపట్ల, శ్రీ చాగ్లా ప్రదర్శిస్తున్న అలక్ష్యం, ముస్లింలలో ఆందోళనను, నిరసనను కలుగజేస్తున్నాయని, వారు అన్నారు.

ముస్లింలు శ్రీ చాగ్లా భ్రమలను, వెర్రి తలంపులను సహించరని శ్రీ జలీల్ అబ్బాస్ (ఉత్తరప్రదేశ్ శాసనసభ్యులు) అన్నారు.

సమావేశానికి బీహార్ శాసనసభ్యురాలు శ్రీమతి అనిసఫిజామ్ అధ్యక్షత వహించారు.

ప్రభుత్వం ఒప్పందాలకు పార్లమెంటు ఆమోదం

శ్రీ వాజ్‌పేయీ సూచన

వారణాసి, జూన్ 12 : భారత ప్రభుత్వం చేస్తున్న అంతర్జాతీయ ఒప్పందాలన్నింటిని పార్లమెంటు ముందు ఉంచాలని, వాటిని పార్లమెంటులో ఆమోదించేలాగా పార్లమెంటులోని జనసంఘం నాయకుడు శ్రీ అటల్ బిహారీవాజ్‌పేయీ నిన్న కోరారు.

తన యోక్కోర్కెను ఆమోదించడానికి వీలుగా రాజ్యాంగ సవరణకు తాను వచ్చే పార్లమెంటు సమావేశంలో ఒక్క బిల్లును ప్రవేశపెట్టనున్నట్టు ఆయన పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ చెప్పారు.

'నైట్' బిరుదుల ప్రదానం

ఎలిజబెత్ రాణి పుట్టిన రోజు లాంఛనాలు

లండన్, జూన్ 12 : బ్రిటిష్ రాణి ఎలిజబెత్ పుట్టిన రోజు సందర్భంగా, ఆయారంగాలలో ప్రత్యేక సేవలను, ఘన కార్యాలను చేసిన వారికి లాంఛనయుతమైన బిరుదులు ప్రకటింపబడ్డాయి

ఇందులో భారతదేశంలో మాజీ బ్రిటిష్ హైకమీషనర్ అయిన శ్రీ పాల్‌గోర్‌బాత్ ఉన్నారు. ఆయనకు "నైట్ గ్రాండ్ క్రాస్" బిరుదు లభ్యమైంది

వెనుకటి బెంగాల్ వాణిజ్య మండలి అధ్యక్షుడైన శ్రీ అనెల్ డుమ్మాండ్ జీతి "ఎకిక్ నైట్ బాచలర్" బిరుదు ఇవ్వబడింది.

న్యూఢిల్లీలో బ్రిటిష్ దవుత్య కార్యాలయోద్యోగి అయిన శ్రీ ఎర్నెస్టు జాక్సన్ మరి అనేకులకు "మెంబర్ ఆఫ్ ది ఆర్డరు ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్" (ఎం. బి ఇ) బిరుదు లభ్యమైంది ఈ గౌరవం పొందిన వారిలో లివర్‌పూల్‌గిటార్ వాద్యగాండ్రు, గాయకులు అయిన 'బీటిల్స్' కూడా ఉన్నారు

62 సం ల వయస్సుగల శిల్పి అయిన శ్రీమతి బార్బారా హెప్‌వర్త్‌కు డేమ్ ఆఫ్ ఆర్డర్‌ఆఫ్ది బ్రిటిష్‌ఎంపైర్(డి బి ఇ)బిరుదు లభ్యమైనది. అంటే స్త్రీలకు ఇచ్చే ఈ హోదా, "నైట్స్" హోదాకు సమానమైనది

సాలిస్బరీలో భారత కార్యాలయం మూసివేత

ఆఫ్రికా దేశాల హరం

న్యూఢిల్లీ, జూన్ 12 . సాలిస్బరీలో తన దవుత్య కార్యాలయాన్ని మూసి వేస్తూ భారత ప్రభుత్వం తీసుకున్న చర్యపట్ల అనేక ఆఫ్రికా దేశాలు— ముఖ్యంగా జాంబియా, కెన్యాలు—హర్షం వెలిబుచ్చాయి.

లుసాకాలోని భారత హైకమీషనర్‌కు జాంబియా అధ్యక్షుడు కేథ్రానూ, భారత ప్రభుత్వం ధైర్య సాహసాలతో చర్య తీసుకొన్నదనీ, ప్రజాస్వామ్యం పట్ల భారత దేశ విధానాన్ని ఈ చర్య ప్రదర్శించిందనీ పేర్కొన్నారు.

కెన్యా విదేశ వ్యవహారాల శాఖ కార్యదర్శి కెన్యాలోని భారత హైకమీషనర్‌కు అదే విధమైన లేఖ వ్రాస్తూ, భారత ప్రభుత్వం కట్టుబడి ఉన్న న్యాయం, ప్రజాస్వామ్య సూత్రాలకు ఈ చర్య అనుగుణంగా ఉన్నదన్నారు.

సాలిస్బరీలో శ్వేత ప్రభుత్వ నిరసనకు నిరసనగా భారత ప్రభుత్వం మే 2 న అక్కడి తన రాయబార కార్యాలయాన్ని మూసివేసింది. సాలిస్బరీలో శ్వేత జాతీయులు మైనారిటీలో ఉన్నారు.

మణిపూరు సరిహద్దులో విద్రోహుల దాడి

ఇంఫాల్, జూన్12: గుర్తుతెలియని బైటి కొండజాతి విద్రోహులు మరి తుపాకులతో చురచాలర్ పూరులోవిశాఖ్‌ఎన్ సమాజాభివృద్ధి కార్యాలయంపై జూన్ 7 న తేదీన దాడి చేసి 1350 రూపాయలను అపహరించి అడవుల్లోకి పారిపోయినట్లు తెలిసింది.

గత అక్టోబరులో 200 మంది బైటి కొండజాతి విద్రోహులు సైనిక శిక్షణకు పాకిస్తాన్ వెళ్లి గెరిల్లా యుద్ధం శిక్షణ పొంది మరలుపాకులో తిరిగివచ్చినట్లు అధికారులు చెబుతున్నారు వీరు మణిపూర్ సరిహద్దు ప్రాంతాలో తమ విద్రోహ చర్యలు కొనసాగిస్తున్నట్లు ఈ అధికారులు తెలియజేశారు

"చిన్ విమోచన దళం" అనే పేరుతో వీరు తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు మణిపూరు, మణో కొండలు, ఉత్తర బర్మాలోని కొంత భాగంలో వీరు ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరుతున్నారు. చురచాలర్‌పూర్ సబ్ డివిజన్‌లో అనేక దురంతాలకు ఈ విద్రోహులే కారణమని అధికారులు చెబుతున్నారు.

ఉదరవ్యాధితో 504 మంది మృతి

అస్సాంలో

షిల్లాంగ్, జూన్ 12 ఉదర సంబంధమైన వ్యాధివల్ల అస్సాంలో మృతులైన వారి సంఖ్య 504 కు పెరిగింది, ఇక్కడ లభించిన అధికార వార్తలు తెలుపుతున్నాయి

కిపిగర్, గోల్బర, గారోకొండ ప్రాంతాలకు ఈ వ్యాధి ఉధృతం తగ్గిపోతున్నదని, ఆరోగ్యశాఖ డైరెక్టర్ శ్రీ ఎ బి రాయ్ చెప్పారు కామరూప్, దర్రాంగ్ జిల్లాల్లో వ్యాధి బాగా అదుపులోకి వచ్చిందన్నారు.

బి.ఎస్.సి. (అగ్రికల్చర్)

హైదరాబాద్, జూన్ 12 : 1965 మార్చి—ఏప్రిల్‌లో వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహించిన బి ఎస్ సి. (అగ్రికల్చర్) పరీక్షలలో ఈ క్రింది నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు

బాపట్ల వ్యవసాయ కళాశాల

బి ఎస్ సి. (అగ్రికల్చర్) సెకండ్ ఇంటిగ్రేటెడ్ పరీక్ష

పూర్తిపరీక్షలో ఉత్తీర్ణులు · 485 నుంచి 505 07 నుంచి 12 14 నుంచి 21 24 నుంచి 37 39 40 42 44 నుంచి 62 64 65 66 68 నుంచి 73 76 నుంచి 90 97 98 600 602 03 04 06 నుంచి 08 10 13 ఎ

అగ్రానమీలో ఉత్తీర్ణులు : 523 435 94 609 13.

అగ్రికల్చర్ బాటనీలో ఉత్తీర్ణులు : 506 3 22 38 41 63 67 74 75 91 94 96 99 601 09 13 13—బి.

అగ్రికల్చర్ కెమిస్ట్రీలో ఉత్తీర్ణులు · 522 63 67 75 91 92 99 601 09 13 13—బి.

అగ్రికల్చర్ జాలజీ, యాంటమాలజీలో ఉత్తీర్ణులు : 506 13 22 23 38 41 63 91 93 94 96 99 601 09 13—బి

అగ్రికల్చర్ ఇంజనీరింగ్ (సివిల్) . 513 22 23 41 43 63 67 91 93 96 99 601 09 13—బి.

యానిమల్ హస్బండరీ, హైజీన్ · 543 63 91 99 601.

బి ఎస్. సి (అగ్రికల్చర్) థర్డ్ ఇంటిగ్రేటెడ్ పరీక్ష

పూర్తిపరీక్షలో ఉత్తీర్ణులు 614 నుంచి 18 21 నుంచి 32 35 నుంచి 61 63 నుంచి 69 71 నుంచి 75 77 79 నుంచి 711 13 నుంచి 32 34 36 38 నుంచి 45 47 53 54 57 59 60 67—ఎ

అగ్రానమీలో ఉత్తీర్ణులు : 620 33 76 735 37 56 58 62 63 64 65.

అగ్రికల్చర్ బాటనీలో ఉత్తీర్ణులు . 620 33 34 70 76 78 733 35 37 46 48 49 50 51 52 55 56 61.

అగ్రికల్చర్ కెమిస్ట్రీలో ఉత్తీర్ణులు · 634 70 746 48 51 56 61 66.

అగ్రికల్చర్ యాంటమోలజీ : 620 33 34 70 76 78 733 35 37 46 48 49 51 55 56

అగ్రికల్చర్ ఇంజనీరింగ్ (మెకానికల్) 619 20 33 34 70 76 735 37 46 48 49 50 51 55 58 61.

హార్టికల్చర్‌లో ఉత్తీర్ణులు : 620 33 34 70 76 78 712 33 35 37 46 48 49 50 51 52 55 56 58 61 67.

బి. ఎస్. సి. (అగ్రికల్చర్) ఫైనల్ ఇంటిగ్రేటెడ్ పరీక్ష

ప్రథమశ్రేణి · 770 77 79 88 800 03 06 09 13 14 19 20 21 29 35 37 41 45 54 63 67 81 91 96.

ద్వితీయశ్రేణి : 768 69 72 నుంచి 78 80 82 నుంచి 85 87 89 నుంచి 96 98 99 802 04 05 07 11 12 15 17 22 నుంచి 28 30 నుంచి 32 34 38 39 43 44 47 48 53 56 61 65 66 72 73 75 నుంచి 80 82 83 85 86 88 నుంచి 90 92 95 98 900.

తృతీయశ్రేణి · 771 86 97 808 10 16 33 36 40 42 46 49 58 59 62 64 68 69 70 74 84 94 97 99 901

అగ్రానమీ, ఫారమ్ మేనేజిమెంట్, డెయిరీ, పౌల్ట్రీ ఫార్మింగ్, ఫీల్డ్ ఎక్స్‌టెన్షన్స్‌లో ఉత్తీర్ణులు . 781 801 81 50 52 55 71 87 902 05.

అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్‌లో ఉత్తీర్ణులు . 781 801 18 50 52 55 71 87.

అగ్రికల్చర్ ఎకనామిక్స్‌లో ఉత్తీర్ణులు · 781 818 50 52 71 87 902 05.

అగ్రికల్చర్ బాటనీలో ఉత్తీర్ణులు · 818 52 71 87 902 06.

అగ్రికల్చర్ కెమిస్ట్రీలో ఉత్తీర్ణులు 801 50 902.

మైకోలజీ, ప్లాంట్‌పాథాలజీలో ఉత్తీర్ణులు : 801 18 50 52 55 60 71 87 902 04 05 06.

గమనిక : తిరుపతి శ్రీ వేంకటేశ్వర వ్యవసాయిక కళాశాలలోను, రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో జరిగిన పరీక్షల ఫలితాలు త్వరలో ప్రకటిస్తారు.

—o—

పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీభవిష్యత్తు లోనిమిలరుగలబోవువదన్నీ మీవరిమ్మైనచర్యమునురిం చిన్ని మీరుతెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైనమీకు ఇష్టమగుఒకపుష్పముపేరునూన్నా, మీరువాయు తేదీ,నెలవివరము బన్నూ,పరిమ్మైన చిరునామాయున్నూ వెంటనే వాసి పంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్యగణితము మూలంగా మీ గుణంగా మీకు కార్డు వాసిన తేదీలోగాయత. 12 మాసములలోన మీయొక్క అప్పన్న ము,లాభమ్ము లు,జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, ఉద్యోగం విషయంలో మంచివెడ్డలు,మార్పులు,ఆరోగ్యవిషయం,పరదేశగమనము,తీర్థయాత్రలు,వివాహము,ప్రసూతి,సంతానం,విధివిక్కట్టములు,లాటరీ,ఆకస్మిక ద్రవ్యలాభంమొదలగువానివివిగురించిన్నన్నమునామానవారీగా వాసి 1.1—25వ.పై ఎకమాత్రతువి పి గానంపగలం(వి.పి వార్జీలు విత్యేకం).దుష్ట గ్రహములేవైనా ఉన్నయెడలశాంతివేయువిధానము కూడా తెలుపగలము వివరములు మావూరిపేరు పంపవలదును. మేము పంపినభోగట్టా మీకుతృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt Dev Dutt Shastri Raj Jyothishi (A P) P B 86, Jullundur City.

జావా మోటారు సైకిళ్ళు అమ్మకం (నూతన విధానము)

న్యూటర్ల (పంపిణీ అమ్మక

ఆయూబ్ అభాండాలు

కరాచీ, జూన్ 13 పాకిస్తాన్‌ను కయ్యానికు దేశంగా చిత్రించడానికి భారతదేశం ప్రయత్నిస్తున్నదేకాని, తాము సదా శాంతియుత విధానాన్నే అవలంబిస్తున్నట్లు ప్రపంచానికంతటికీ తెలుసునని విన్న జాతీయ శాసనసభ బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతూ పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ అన్నారు.

భారత, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధమే సంభవిస్తే, దానివల్ల సంభవించే దారుణ ఫలితాలను గురించి భారత నాయకులు గుర్తించడం లేదన్నారు

"తరతరాలుగా సమస్త దారిద్ర్యాలున్నగు బాధలను నివారించుకొనేందుకు మన మారిగానే భారత ప్రజలకు కూడా శాంతి ముఖ్యం అందువల్ల వారు తమ పాలనను అత్యంత ప్రమాదకరమైన యుద్ధ విధానాన్ని అవలంబించకుండా నిరోధించగలరనే మా విశ్వాసం శాంతి విషయంలో భారత ప్రజలు నిరులయ్యే పక్షంలో తన సార్వభౌమాధికార పరిరక్షణకు ఆత్మగౌరవం గల దేశం ఏమి చేస్తుందో మనం అది చేయవలసి ఉంటుంది మన మనుగడ మనకు అత్యంత ముఖ్యం" అన్నారాయన

వివిధ దేశాలతో పాకిస్తాన్ స్నేహ సంబంధాలను వివరిస్తూ, ఆ క్రమంలో భాగంగానే ఇరాన్‌రిపబ్లిక్‌కు వెడుతున్నట్లు చెప్పారు

కైరోనుంచి అయూబ్‌ఖాన్ లండన్‌కు, అక్కడినుంచి అట్లాంటిక్‌సమావేశానికు వెడతారు

భారత దేశంతో అనవసరంగా ఉన్న సమస్యలను శాంతి యుతంగా పరిష్కరించుకోవాలనే తాము కోరుతున్నామని, యీ విధంగా ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా భారత నాయకులు సమాధానం ఇవ్వడం లేదని అన్నారు.

కాశ్మీర్‌లో గస్తీ కేంద్రాలు

భారత్‌పై సమితికి పాకిస్తాన్ నిరసన

కరాచీ, జూన్ 12

కాశ్మీర్‌లోని కర్గిల్ ప్రాంతంలో తమకు చెందిన మూడు గస్తీ కేంద్రాలను భారత దేశం ఆక్రమించుకొన్నందుకు సమితి కార్యదర్శి ఉథాంట్ కు పాకిస్తాన్ నిరసన తెలియజేసింది

మే 17 వ తేదీన భారత సైనికులు కాల్పుల విరమణను ఉల్లంఘించి, యీ గస్తీ కేంద్రాలను స్వాధీనం చేసుకొన్నారు

ఉథాంట్ నివేదిక

మంగళవారంనాడు ప్రచురించే సూచన

సమితి కార్యాలయం, జూన్12 కాశ్మీర్‌పై సమితి నివేదిక ప్రచురణను వచ్చే వారానికి వాయిదా వేశారు

ఈ నివేదికను భద్రతామండలికి సమితి కార్యదర్శి ఉథాంట్ సమర్పిస్తారు

సమితి లోని భారత ప్రతినిధి శ్రీ బి ఎన్ చక్రవర్తితో సమితి కార్యదర్శి నేడు అర్ధ గంటసేపు సంప్రదింపులు జరిపారు కాశ్మీర్‌పై నివేదికను, ఈ సమావేశానికి సంబంధం లేదని శ్రీ చక్రవర్తి తెలిపారు అయితే ఇంకా ఏ విషయం పైన ఆయన వ్యాఖ్యానించలేదు

ఈ నివేదికను బహుశా మంగళవారంనాడు ప్రచురించవచ్చునని సమితి ప్రతినిధి ఒకరు చెప్పారు

అమెరికాలో మొట్టమొదటి నీగ్రో రాయబారిణి శ్రీమతి పాట్రిషియా ఆర్. హారిస్ హోవార్డ్ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్ర ఉపాధ్యాయ, అటార్నీ ప్రస్తుతం లక్సెంబర్గ్‌లో అమెరికా రాయబారిణిగా నియమితురాలయిన ప్రథమ నీగ్రో మహిళ ఆమె కుడివైపున ఉన్నారు ఆమె భర్త శ్రీ విల్లియంబీస్లీహారిస్

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం విస్తరణ

బ్రిటిష్ సంస్థల వాగ్దానం: లండన్‌లో శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

లండన్, జూన్ 12:

దుర్గాపూర్ ఉక్కు కర్మాగార విస్తరణకు సహాయం పడిదానికి దాని నిర్మాణంలో తోడ్పడిన బ్రిటిష్ సంస్థ వారు అంగీకరించినట్లు, ఈ సందర్భంలో తా నిక్కడ జరిపిన సమాలోచనలు ఫలప్రదమైనట్లు మంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడిచ్చిన ప్రకటించారు

ఆంగ్లో—అమెరికన్ సంస్థ సహాయంతో ప్రభుత్వపరంగా అయిదవ ఉక్కుఫ్యాక్టరీని నెలకొల్పడానికి సంబంధించిన నివేదిక ఆ సంస్థ నుంచి తనకు చేరలేదని, త్వరలోనే అది భారత ప్రభుత్వానికి చేరగలదని కూడా భారత్ ఉక్కుశాఖామంత్రి అన్నారు.

అయిదవ ఉక్కుఫ్యాక్టరీని మైసూరులోని హోస్పేటవద్ద నెలకొల్పడానికి నిశ్చయించినట్లుగా వత్రికలలో వచ్చిన వార్తను ఇక్కడ వున్న మంత్రి శ్రీ సంజీవరెడ్డి దృష్టికి విలేకరులు కొనిరాగా, అయిదవ ఫ్యాక్టరీ స్థలాన్ని గురించి ఒక నిర్ణయం అంటూ జరగలేదని సమాధాన మిచ్చారు

రూర్కెలా ఉక్కుఫ్యాక్టరీ విస్తరణ సమస్యపై సమితి జర్మనీ ప్రతినిధులతో కూడా శ్రీ సంజీవరెడ్డి చర్చలు కొనసాగిస్తారు

లండన్‌లో వుండగా శ్రీ సంజీవరెడ్డి బొగ్గుగనులకు అవసరమైన పరికరాల సప్లయి గురించి బ్రిటిష్ జాతీయ బొగ్గు గనులబోర్డు అధికారులతో కూడా చర్చలు జరిపారు

అల్యూమినియం, రాగి, తుత్తునాగం వంటి నాన్—ఫెర్రస్ లోహాల త్రవ్వకం పరిశ్రమపై బ్రిటిష్ దేశాల సహాయ సహకారాలను భారత్ కోరుతున్నదని కూడా శ్రీ సంజీవరెడ్డి అన్నారు

శ్రీ సంజీవరెడ్డి జూన్ 15 వ ఇక్కడ నుంచి బయలుదేరి పారిస్ వెడతారు,

వారంరోజులుగా ఇక్కడ ఉంటున్న భారత ప్రభుత్వఉక్కుగనులశాఖామంత్రి శ్రీ ఎస్ సంజీవరెడ్డి ఉక్కు ఉత్పత్తిని అభివృద్ధి పరచేందుకు తన దేశం తలపెట్టిన పథకాన్ని గూర్చి బ్రిటిష్ ప్రభుత్వంతోనూ ఉక్కు పరిశ్రమ యజమానులతోనూ సమాలోచనలు జరిపారు

ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న భిలాయ్, దుర్గాపూర్, రూర్‌కేలా ఉక్కు కర్మాగారాల ఉత్పత్తిని వాటిలో ప్రణాళికా కాలంలో అభివృద్ధి పరిచేందుకు సహాయం పొందడమే బరోపా రాజ్యాలలో తమ ప్రస్తుత పర్యటన ప్రధాన లక్ష్యమని శ్రీ రెడ్డి నేడు ఇక్కడ విలేకరులకు తెలియజేశారు.

శ్రీ సంజీవరెడ్డి సోవియట్ యూనియన్‌కు వెళ్ళి, సోవియట్ అధికారులతో జరిపిన సమాలోచనల పర్యవసానంగా భిలాయ్ ఉక్కు కర్మాగారం విస్తరణకు తోడ్పడడానికి సోవియట్ ప్రభుత్వం అంగీకరించింది

ఈ విస్తరణ కార్యక్రమానికి కావలసిన సాధనసంపత్తిని స్వయంగా సమకూర్చడానికి భారత దేశానికి గల అవకాశాన్ని పరిశీలించడానికి ఈ నెలాఖరున గాని, వచ్చేనెల ప్రారంభంలో కాని సోవియట్ యూనియన్ భారత దేశానికి సాంకేతిక నిపుణులను పంపుతుందని చెప్పారు

భిలాయ్ కర్మాగారాన్ని 35 లక్షలటన్నుల ఉక్కు ఉత్పత్తికి వీలుగా విస్తరించడం జరుగుతుందని ఆయన వివరించారు

'సన్నిహిత మైత్రికి దోహదకరం'

శాస్త్రితో చర్చలపై శ్రీ పియర్సన్ ప్రకటన

అట్వా, జూన్ 13 : భారత ప్రధాని శ్రీ శాస్త్రి ఇక్కడికి రావడం, తాము ఉభయులు జరిపిన చర్చల ఫలితంగా ఉభయ దేశాల మధ్య సంబంధాలు దృఢతరం కావడానికి దోహదం చేకూరుగలదని కెనడా ప్రధాని శ్రీ లెస్టర్ పియర్సన్ విన్న ఇక్కడ ఆశాభావం ప్రకటించారు

శ్రీ శాస్త్రితో విస్తృతంగా జరిపిన చర్చల అనంతరం పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడుతూ, శ్రీ శాస్త్రి ఉత్తమోత్తమ, చిత్తశుద్ధికల వ్యక్తి అనే ప్రగాఢమైన గౌరవభావం తనకు కలిగినట్లు శ్రీ పియర్సన్ పేర్కొన్నారు

ముందుగా రూపొందించుకొన్న కార్యక్రమం అంటూ లేకపోయినా, ఒక్యరాజ్య సమితిలోను, అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘంలోను ఇతర క్షేత్రాలు, భారత్, కెనడాలు సన్నిహితంగా కృషిచేయడం తటస్థించిందని ఆయన అన్నారు

సమితి గురించి తాము సమగ్రంగా చర్చించినట్లు పేర్కొన్నారు తమ చర్చలను గురించి ఆయన ఇంకా యిలా వివరించారు అణ్వస్త్ర వ్యాప్తి ప్రమాదం గురించి మాకు చర్చించాము నిరాయుధీకరణ సంఘంలో భారత ప్రతినిధి ప్రసంగం వరలిలో ప్రతిపాదనలను రూపొందించడానికి కెనడా యత్నిస్తున్నది.

కెనడా కానామకొంటే ఎప్పుడైనా అణ్వస్త్రాలను తయారుచేసుకోగలదు కాని అలా చేయరాదని నిర్ణయించుకొన్నది భారత్ కూడా అట్టివైఖరిని అవలంబించినందుకు కెనడా ప్రశంసిస్తున్నది

అణ్వస్త్రాల విషయంలో అమెరికాతోగల సైనికసంబంధాలపరితంగా కెనడాకుసీమీఉన్నది

అమెరికన్ ఆయుధాలను భారత్‌పై పాకిస్తాన్ ఉపయోగించలేదనే అమెరికన్ హామీకన్‌పై పాక్‌దాడి సమయంలో అమలుజరగలేదని, అలాంటి పరిస్థితులలో అణ్వస్త్రాల విషయంలో వారి హామీ లేంతవరకు నమ్మతగినదని ఒక భారతీయ విలేకరి వ్యాఖ్యానించారు

భారత్‌లో ఈ విషయం గురించి నిర్వహించిన ప్రజాభిప్రాయాన్ని శ్రీ శాస్త్రి సమగ్రంగా వివరించారని తాము పూర్తిగా అర్థం చేసుకున్నామని శ్రీ పియర్సన్ అన్నారు

వియత్నామ్‌లో తక్షణమే యుద్ధవిరమణ సాధ్యాసాధ్యత విషయంలో తాము ఏకీభవించామని ఆయన అన్నారు

చైనా అణ్వస్త్ర పరీక్షలవల్ల భారత్‌కు కలుగుతున్న ఆందోళనను తాము అవగాహన చేసుకోగలమని ఆయన అన్నారు.

అణుయుద్ధ ప్రమాదం ప్రపంచాన్ని ఆవరిస్తోంది

భారత ప్రధాని హెచ్చరిక

అట్వా, జూన్ 12

ప్రస్తుతం ప్రపంచం అణ్వస్త్ర మారణ హోమపు ఛాయలలో నివసిస్తున్నదనీ, శాంతిని స్థాపించటం తేలికనే భావంతో ఉపేక్ష వహించటం ప్రమాదమనీ ప్రధాని శాస్త్రి హెచ్చరించారు

కెనడా ప్రధాని ఇచ్చిన అధికార విందులో లోకమ, మన ఉభయ దేశాల మధ్య సంబంధాలు ప్రధాని శ్రీ శాస్త్రి ప్రసంగిస్తూ ప్రపంచం అతి సంపాదించడానికి మేము వివిధాలా పెద్ద ఎత్తున మాట్లాడుకు ... తోడ్పడగలమని మేము హామీ ఇస్తున్నాను ... శాంతిని ధ్వంసం చేయడానికి ... ఉపక్రమిస్తున్నాయి

శాంతి స్థాపన కృషిలో కెనడా నిర్వహిస్తున్న పాత్ర గురించి శ్రీ శాస్త్రి ప్రసంగిస్తూ రాగల కొద్ది సంవత్సరాలలో ప్రపంచ శాంతి పరిరక్షణకు కెనడా భారతదేశాలు కృషి చేయగలవనే ఆశాభావం వెలిబుచ్చారు

శ్రీ పియర్సన్ తమ ప్రసంగంలో మహాత్మా గాంధి, వ్యక్తియ నెహ్రూలకు శ్రీ శాస్త్రి నిజమైన వారసుడని అన్నారు

అట్వా శివార్లలో ఒక క్లబ్ భవనంలో శ్రీ పియర్సన్ ప్రధాని శ్రీ శాస్త్రికి అధికారిక విందు చేశారు ఈ విందుకు దౌత్య ప్రతినిధులు, మంత్రులు, అధికారులు సుప్రీం కోర్టు న్యాయమూర్తులు, పార్లమెంటు సభ్యులు హాజరయినారు

భారత రాష్ట్రపతికి, ప్రధానికి, బ్రిటిష్ రాణికి శ్రీ పియర్సన్ శుభాకాంక్షలు తెలియజేశారు

ప్రధాని శాస్త్రి సమాధానం చెబుతూ ఇలా అన్నారు: "కెనడాలో పర్యటిస్తున్నందుకు నాకు ఎంతో సంతోషంగా వున్నది భారతదేశంలో మేము కెనడా గురించి అలోచిస్తున్నప్పుడల్లా ఈ రెండు దేశాల మధ్యగల దూరంగాక రెండు దేశాలకు గల స్నేహం గురించి తలపోస్తూ వుంటాము మీ దేశాన్ని, మీ విధానాలను భారతీయులు ఎంతో అభిమానిస్తుంటారు ఒక్క కామన్‌వెల్త్‌లోనే కాక, యితర అంతర్జాతీయ సంస్థలలో కూడ మన రెండు దేశాలు ఒకరితో ఒకరు సహకరిస్తున్నాయి. ప్రపంచంలో అనేకచోట్ల శాంతి సాధనకు రెండు దేశాలు సహకారంతో కృషి చేస్తున్నాయి కాంగోలోను, మధ్యప్రాచ్యంలోను మనం ఈ విధంగా కృషి చేశాము ఇండోచైనాలో జెనీవా ఒప్పందం అమలు జరిగేందుకు కృషిచేస్తూ, ఆ ప్రాంతంలో శాంతి స్థాపనకు ప్రయత్నిస్తున్నాము అందుచేత మనం అంతర్జాతీయ రంగంలో ఎంతో సహకారంతో కృషి చేస్తున్నాం"

మూడ్లు మూసిన పొదుపుతాతికి, అందజేసిన మహత్తర సహాయానికి మా ప్రభుత్వం తరపున, జాతితరపున కృతజ్ఞత తెలుపుతున్నాము.

సాంఘిక, ఆర్థిక వ్యాయం, ఆవశ్యకత ప్రజానీకానికి మహోన్నతమైన జీవన ప్రమాణాలతోకూడిన వనభరిత, నిర్మాణమనే మా గురుతర కార్యసాధనలో, కెనడా సహకరిస్తున్న అనేక విధాలా మేము కృతజ్ఞులం

అణ్వస్త్ర వ్యాప్తి ప్రమాదం

అణ్వస్త్రవ్యాప్తివల్ల తీవ్రప్రమాదం పొంచి వుంది వాటికి మరి పెక్కు దేశాలు అణ్వస్త్ర సమకూర్చుకు ఉపక్రమిస్తున్నాయి శాంతియుత ధ్యేయాలమంచి, అణువిజ్ఞానంలో మాకున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే వినియోగించాలనే మా విధానాలను నిమ్నాత్రం మారనియారాదని మేము నిర్ణయం గైకొన్నాము

ప్రపంచ శాంతిని పరిరక్షించాలనే విషయంలో భారత్ ఎంతగా ఆతృత చెందుతున్నదో మీరు తెలుసుకోవాలి వాతావరణ జాతీయ పునర్నిర్మాణ కార్యకలాపాలమంచి మా దృష్టిని మరలదం మా అభిమతం కాదు ఉద్రిక్తతా, సంక్షోభాలను నివారించాలనే మేము హృదయపూర్వకంగా కాంక్షిస్తున్నాము

శాంతిని ప్రగాఢంగా కాంక్షించే దేశాలలో కెనడా అగ్రగామి అని మాకు తెలుసు వివిధ సంఘటనలను, పరిణామాలను మీరు విస్పష్టంగా పరిశీలించడానికి ఎల్లప్పుడు సంసిద్ధులు

రామన్నకాలంలో శాంతిపరిరక్షణకు కెనడా, భారత్‌లు మరింత సన్నిహితంగా కృషిచేయగలవడంలో వా కెట్టి సంశయం లేదు

శ్రీ శాస్త్రి ప్రసంగానికి పూర్వం శ్రీ పియర్సన్ ప్రసంగిస్తూ యిలా అన్నారు : మీరు మరోసారి స్వాగతం చెబుతున్నాము కామన్‌వెల్త్‌లో సాటిదేశమైన భారత్ ప్రధాని గానేకాక, మీ సౌశీల్యం, మీరు సాధించిన విజయాలద్వారా కూడా మీకు మేము స్వాగతమిస్తున్నాము

భౌతికవాదపూరితమైన మా అహంకార దృక్పథంతో కొన్ని సార్యాయాలు వెనుకబడిన దేశమని మేము పేర్కొంటూ ఉండే భారత్‌కు మేము ఎంతో ఋణపడి ఉన్నాము భారత దేశ మహత్తర ఆశయాలు, సంస్కృతి, ధైర్యస్థైర్యాల విషయంలో మేము నేర్చుకొనవలసినదంతో ఉన్నది గాంధి, నెహ్రూల వంటి మహాపురుషులకు మీరు అర్హులైన వారసులు.

రెండు దేశాల దృక్పథాలలో విభేదాలున్నప్పటికి, సన్నిహిత స్నేహ సమ్బంధాలున్నాయి కామన్‌వెల్త్‌ద్వారా మనకు సన్నిహిత సంబంధాలున్నాయి సమితి శాంతి స్థాపనా కార్యక్రమాలలో మన రెండు దేశాలు కలిసి కృషిచేస్తున్నాయి కట్లోలితమైన ఆగ్నేయ ఆసియాలో అంతర్జాతీయ పర్యవేక్షక సంఘంలో మన దేశాలు రెండూ సమష్టిగా కృషిచేస్తున్నాయి

శాంతికై మీ ఆకాంక్షను, ఉభయ దేశాల మధ్య సంబంధాలను దృఢతరం చేయాలనే మీ అభిలాషను, మీరు ఇప్పుడు కెనడాకు రావడమే నిదర్శనం. కామన్‌వెల్త్‌లోను, సమితి

ఫోను 875

విజయబాల విద్యామందిర్

(విజయ ట్యుటోరియల్ కాలేజి అనుబంధ సంస్థ)

ప్రకాశంరోడ్డు సూర్యారావుపేట విజయవాడ - 2.

పునః ప్రారంభం: 15-6-1965

కిండర్‌గార్టెన్ & ప్రయిమరి తరగతులు

(1) బాలురు, బాలికలు, జేర్చుకొనబడుతున్నారు (2) తెలుగు, ఇంగ్లీషులలో బోధన. (3) ట్రయినింగుపొందిన ఉపాధ్యాయినులు, (4) సమర్థవంతమైన శిక్షణ. (5) ప్రత్యేక శ్రద్ధ (6) మాసవారీ పరీక్షలు (7) పరిమితమైన సంఖ్య (8) మనసైన్ తునుము

ఎక్కువ వివరములు కోరువారు దయచేసి మా నిబంధనావలిలో చూడండి

యల్. చిరంజీవిరావు, ఎం ఏ, బి ఇడి,
ప్రిన్సిపాల్

కాలమునకు తగినట్లు నడుచుకొని...
మీ అందమునకు సరిక్రొత్త ప్రపంచాన్ని సృష్టించుకొనుటకు వీనినే వాడండి.

ఆఫ్‌ఘన్ స్నో

అందమునకు సాదనములు

ఇ. ఎస్. పటన్‌వాలా, బొంబాయి - 77.

నేడు రాముడి కొడుకు స్కూలుకి వెడుతున్నాడు)
రేపు అతడు కాలేజికి వెళతాడు...
అతడి భవిష్యత్తు ఉజ్వలంగా వుంటుంది

రాముడి చిన్న కొడుకు యొక్క భవిష్యత్తు ఉజ్వలంగా వుంటుంది ఎందుకంటే, రాముడు వస్య సమృద్ధికో వృద్ధిలోకి వచ్చుచున్న వ్యవసాయ దారుడు అతడు తన పొలములో ఎల్లప్పుడు ఉత్తమ రకమైన విత్తనములనే నాటుతున్నాడు. వైజ్ఞానిక పద్ధతిలో పంటలను మార్చుచున్నాడు నీటి పారుదల సదుపాయములను పూర్తిగా ఉపయోగించుకొని అధికమైన లాభములు పొందుచున్నాడు. ఇంతేగాక, అతడు తన భూమిని సారవంతముగా చేసి కొనుటకు ఎల్లప్పుడు సమతూకపు మిశ్రమములో టాటా సైసన్ క్రిమి సంహారిణులు పంటలను మురికితనముగా నుండును. ఈ రెండు వస్తువులు ఎంతో, మలినముగా అనిపించును. వీటివి వాడుట వలన ఎక్కువ మరియు మంచి పంట లభించును.

TATA FISON RALLIS TREE BRAND FERTILIZER AND PESTICIDES ఫెర్టిలైజర్‌లు మరియు క్రిమి సంహారిణులతో సమృద్ధి!

జూదం, వ్యభిచారం నిర్మూలనకు కృషి

రాష్ట్రప్రభుత్వంచే కట్టుదిట్టమైన చర్యలు: మంత్రి శ్రీ ఆలీఖాన్ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 13

రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో విచ్చల విడిగా పెరుగుతున్న జూదం, పడుపు వృత్తులను నిరోధించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు గైకొనగలదని రాష్ట్ర అంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ మిర్ అహమ్మద్ అలీ ఖాన్ ప్రకటించారు

కొత్త ఆగావురాలో నిన్న అంజాద్ గ్రంథాలయానికి మంత్రి శ్రీ ఆలీఖాన్ ప్రారంభోత్సవం చేస్తూ రిక్రియేషన్ క్లబ్బులవారు సారవత్త క్రీడా కార్యకలాపాలు నిర్వహిస్తే జాతిని ఉత్తమరీతులలో తీర్చిదిద్దడానికి దోహదం చేయగల దన్నారు రిక్రియేషన్ క్లబ్బులవారు ఈ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు జూదంలో నిమగ్నమయే క్లబ్బులు దేశానికి ఎట్టి సేవ చేయజాలవని ఆయన తెల్పారు అదేవిధంగా జూదం ఆడేవారు తమ శక్తిని వ్యర్థం చేసుకోవడంకంటే దేశాన్ని పటిష్టం చేసేందుకు తోడ్పడగలమనే విషయం గమనించాలని శ్రీ ఆలీఖాన్ వక్కాణించారు

హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, తదితర చోట్ల పెక్కుక్లిబ్బులలో జూదం ఆడుతున్నారని మంత్రి చెప్పారు అదేవిధంగా వ్యభిచార గృహాలు ప్రజలకు మరోపీడగా తయారయ్యాయని, ఈ రెండు జాడ్యాలు ప్రస్తుత సమాజానికి హల్లమచ్చగా వున్నాయని శ్రీ ఆలీఖాన్ పేర్కొన్నారు ఈ దురాచారాలను నిరోధించేందుకు తీవ్రచర్యలు గైకొనాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని శ్రీ ఆలీఖాన్ వివరించారు

జూదం, వ్యభిచారాన్ని కట్టిచోట్ల జయప్రదంగా నిరోధించగలిగామని శ్రీ ఆలీఖాన్ అంటూ, వీటిని పూర్తిగా నిర్మూలించేవరకు ప్రభుత్వం ప్రయత్నించదని స్పష్టం చేశారు

అంజాద్ గ్రంథాలయం ప్రారంభిస్తున్న విషయం గురించి మంత్రి ప్రస్తావించి, స్వర్గీయ అంజాద్ భారతదేశ సుప్రసిద్ధ కవులలో ఒకరని, ద్విపదలకు రాజుగా ఆయన ఖ్యాతిగాంచారనీ, మానవత్వం, సోదరత్వం ఆయన కవితకు ఇతివృత్తాలని చెప్పారు శ్రీ అంజాద్ పెక్కుసంవత్సరాలు ఆగావురాలో గడిపారు. ఆయన స్మారక చిహ్నంగా ఇక్కడ గ్రంథాలయం నెలకొల్పడం ముదావహమని శ్రీ ఆలీఖాన్ అన్నారు

హైదరాబాద్, జూన్ 13 ప్రముఖ స్వాతంత్ర యోధుడు శ్రీ వి ఎల్ సుందరరావు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘం సాంస్కృతిక విభాగం అర్గనైజర్‌గా పి సి సి అధ్యక్షుడు శ్రీ పి తిమ్మారెడ్డి నియమించారు.

బంగారుతీగలు ధాన్యం ఉప్పుడు బియ్యంగా తయారీ

—ఆంక్షలు సడలింపు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 13 బంగారు తీగలు ధాన్యాన్ని ఉప్పుడు బియ్యంగా తయారు చేయడంపై విధించిన ఆంక్షలను సడలించారు 7 వేల టన్నుల బంగారు తీగలు ఉప్పుడు బియ్యం కేరళకు ఎగుమతి చేయడమ్మట్లు, తాడేపల్లిగూడెం నుంచి ఇక్కడకు అందిన సమాచారంద్వారా తెలుస్తోంది.

అక్కుర్లు బియ్యం లభిస్తున్నాయి అయితే వాటిధర 74 కిలోల బస్తాకు 49 రూపాయలనుంచి వుంది

హనోయ్ స్వచ్ఛంద సైనికదళాలు

20 లక్షల మంది యువకుల యుద్ధ సన్నద్ధత

పెకింగ్, జూన్ 12 : 20 లక్షల మంది ఉత్తర వియత్నాం యువకులు స్వచ్ఛంద సైనిక దళాలలో చేరాలనివి వచ్చినవార్తా సంస్థ తెలుపుతున్నది శత్రువును ఢీకొనడానికై ఎక్కడికి పనిచే అక్కడికి వెళ్లనిరాడడానికి సిద్ధమవుతున్నారని తెలిపారు అందులో 10 లక్షల మంది సైన్యంలో చేరడానికి అభిలాషను వ్యక్తపరిచారు.

ఆంధ్ర ఆయుర్వేద బోర్డు కాలపరిమితి

మరో ఏడాది పొడిగింపు

విజయవాడ, జూన్ 13 : 1956 వ సంవత్సర ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) ఆయుర్వేద, హోమియోపతి మెడికల్ ప్రాక్టీషనర్ల సవరణ చట్టంక్రింద స్థాపించిన ఆయుర్వేదబోర్డు కాలపరిమితిని, 1965 జూన్ 6 వ తేదినుంచి ఏడాదివరకు లేదా కొత్తబోర్డు స్థాపించేవరకు, పొడిగించినట్లు రాష్ట్రప్రభుత్వం జారీచేసిన ప్రకటన ద్వారా తెలుస్తున్నది

రాష్ట్రం అంతటికీ చట్టాన్ని విస్తరించేందుకు, కొత్త ఆయుర్వేదబోర్డు స్థాపనకు చర్యలు తీసుకోబడుతున్నాయనీ, ప్రస్తుతంవున్న బోర్డు కాలపరిమితి ముగిసేలోగా కొత్తబోర్డు ఏర్పాటు చేయడం ఆచరణ సాధ్యం కాదని ఆ ప్రకటన వివరించింది

ఆయుర్వేదబోర్డుమ 1965 జూన్ 6 నుంచి మరో ఏడాది లేదా కొత్తబోర్డు స్థాపించేవరకు, ఇందులో ఏది త్వరగా అయితే అదిధంగా, కొనసాగాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఆదేశించారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd by S Radha Krishna at the Andhra Patrika Press, Gandhi Nagar Vijayawada 3 Editor S Sambhu Prasad Phone. Vijayawada 2667, 2660,